

విశాలాంధ్ర
వైఎస్ఆర్ కడప జిల్లా
అన్నమయ్య జిల్లా

సందడిగా నూతన సంవత్సర వేడుకలు

కడప, అన్నమయ్య జిల్లాల్లో నూతన సంవత్సర వేడుకలు అంబరాన్నంటాయి. యువత నృత్యాలు చేస్తూ.. ఆనందోత్సహాలతో కేక్‌లు కట్ చేశారు. బాణ సంచా కాల్చారు. పబ్‌లు, రెస్టారంట్లు, డీజేలు, కేరింతలతో దద్దరిల్లాయి. మరోవైపు రహదారులపై యువత ' హ్యాపీ న్యూ ఇయర్' అంటూ సందడి చేశారు.నూతన సంవత్సర వేడుకలను జిల్లావ్యాప్తంగా ఘనంగా నిర్వహించుకున్నారు. సమయం బుధ వారం అర్ధరాత్రి 12 గంటలవ్వగానే కొత్త ఏడాదికి స్వాగతం పలుకుతూ పలువురు కేక్‌లు కోసేందుకు ఆసక్తి చూపారు. ఒకరినొకరు తినిపించుకుంటూ శుభాకాంక్షలు చెప్పుకొన్నారు. బాణసంచా కాల్చి సందడి చేశారు. వివిధ ఆకృతుల్లో తయారు చేసిన కేక్‌ల కొనుగోలుకు ఆసక్తి చూపారు. వినియోగదారుల అభి'రుచుల'కు అనుగుణంగానే తయారీదారులు కూడా విభిన్న రూపాల్లో సిద్ధం చేశారు. కడప నగరం వివిధ ప్రాంతాల్లో ప్రదర్శనకు ఉంచిన కేకులు ఎంతగానో ఆకట్టుకున్నాయి. గురువారం న్యూఇయర్ సందర్భంగా దేవాలయాల్లో భక్తులు స్వామి, అమ్మవార్ల దర్శనానికి బారులు తీరారు. దీంతో ఆలయాలు భక్తులతో కిటకిటలాడాయి. సందడిగా నూతన సంవత్సర వేడుకలను జరుపుకున్నారు.

కడప జిల్లా కలెక్టర్‌కు శుభాకాంక్షల వెల్లువ

విశాలాంధ్ర-కడప కలెక్టరేట్ : 2026 నూతన సంవత్సర వేడుకల్లో భాగంగా గురువారం ఉదయం కడప జిల్లా కలెక్టర్ క్యాంపు కార్యాలయంలో జిల్లా కలెక్టర్ డాక్టర్ శ్రీధర్ చెరుకూరి వారిని కలిసి.. ఆయనకు నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలియజేసి పుష్ప గుచ్చాలు, పండ్లు, స్వీట్లు తదితర వాటిని వివిధ శాఖల జిల్లా అధికారులు, ప్రజాప్రతినిధులు, ప్రముఖులు తదితరులు అందజేశారు.

శ్రీ ప్రసన్న వెంకటరమణ స్వామిని దర్శించుకున్న ఎస్పీ ధీరజ్ కునుబిల్లి

– పూర్ణకుంభంతో స్వాగతం పలికిన ఆలయ కమిటీ చైర్మన్ నవీన్ చౌదరి

విశాలాంధ్ర-మదనపల్లె : అన్నమయ్య జిల్లా ఏస్పీ ధీరజ్ కునుబిల్లి గురువారం మదనపల్లె పట్టణంలో ప్రసిద్ధి గాంచిన శ్రీ ప్రసన్న వెంకటరమణ స్వామిని కుటుంబ సమేతంగా వచ్చి దర్శించుకున్నారు.ఆలయానికి వచ్చిన ఎస్పీని ఆలయ కమిటీ చైర్మన్ గంగారపు నవీన్ కుమార్ చౌదరి,దేవాదాయ శాఖ జిల్లా అధికారి విశ్వనాథ్,ఆలయ ఈవో వెంకటరమణ,ఆలయ ప్రధాన అర్చకులు వారికి పూర?కుంభంతో స్వాగతం పలికారు.అనంతరం స్వామివారి దర్శనం చేయించి తీర్థ,ప్రసాదాలు అందజేశారు.అదేవిధంగా శాలువా,పూలమాలలతో సన్మానించారు.అలాగే వేద పండితులు ఎస్పీ దంపతులకు మంత్రోచ్ఛారణలతో వేద ఆశీర్వాదం అందజేశారు.అదేవిధంగా తన కార్యాలయంలో బాధ్యతలు స్వీకరించి డీఎస్పీ మహేంద్రతో కలిసి నూతన సంవత్సర వేడుకలు జరుపుకున్నారు.అనంతరం ఎస్పీ స్పందిస్తూ స్వామివారి ఆశీస్సులతో జిల్లా ప్రజలు సుఖసంతోషాలతో ప్రశాంతంగా ఉండాలని నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలిపారు.

సబ్ కలెక్టర్ సిహెచ్ భావన ఆదేశాల మేరకు వైద్యుల పర్యవేక్షణలో విద్యార్థులు

విశాలాంధ్ర - సుండుపల్లె : మండల పరిధిలోని రాయవరం ప్రాథమిక పాఠశాలలో 34 మంది విద్యార్థులు బుధవారం కలుషిత ఆహారాన్ని తిని కడుపునొప్పి వాంతులు, అయిన కారణంగా ప్రాథమిక ఆసుపత్రిలో చికిత్స చేయించారు. విషయం తెలుసుకున్న రాజంపేట సబ్ కలెక్టర్ సిహెచ్ భావన బుధవారం రాత్రి పాఠశాలతో పాటు హాస్పిటల్లో తనిఖీ చేసి 108 మంది విద్యార్థులను వైద్య సిబ్బందిని పర్యవేక్షణలో ఉంచాలన్నారు.గురువారం రాయవరం వైద్యాధికారి శేఖర్ రెడ్డి ఆదేశాల మేరకు వైద్య సిబ్బంది ఇంటింటికి వెళ్లి విద్యార్థులను పరివేక్షించారు.

ఐఎన్‌టీయూసి క్యాలెండర్ ఆవిష్కరించిన డాక్టర్ ఉమామహేశ్వర కుమార్

విశాలాంధ్ర-కడప : గౌరవ జిల్లా వైద్య ఆరోగ్య శాఖాధికారి డాక్టర్ ఉమా మహేశ్వర కుమార్ ఆధ్వర్యంలో పబ్లిక్ హెల్త్ మెడికల్ ఎంప్లాయిస్ యూనియన్ ఉమ్మడి కడప జిల్లా శాఖ ఆధ్వర్యంలో రూపొందించిన 2026 సంవత్సర కేలండర్‌ను ఘనంగా ఆవిష్కరించడం జరిగింది.ఈ సందరేగా గౌరవ జిల్లా వైద్య ఆరోగ్య శాఖాధికారి డాక్టర్ ఉమా మహేశ్వర కుమార్ మాట్లాడుతూ, ప్రజారోగ్య వ్యవస్థను బలోపేతం చేయడంలో పబ్లిక్ హెల్త్ మెడికల్ ఎంప్లాయిస్ యూనియన్ సభ్యుల సేవలు ప్రశంసనీయం అని తెలిపారు. ప్రభుత్వ ఆరోగ్య కార్యక్రమాలను ప్రజలకు సమర్థవంతంగా చేరవేయడంలో ఆరోగ్య సిబ్బంది అంకితభావంతో పని చేస్తున్నారని ఆయన అభినందించారు. యూనియన్ కార్యకలాపాలు ఉద్యోగుల సంక్షేమంతో పాటు ప్రజారోగ్య పరిరక్షణకు కూడా దోహదపడాలని ఆకాంక్షించారు.ఈ కార్యక్రమంలో జిల్లా అదనపు వైద్యాధికారి డాక్టర్ రవిబాబు, ఎన్‌హెచ్‌ఎం జిల్లా ప్రోగ్రాం మేనేజర్ డాక్టర్ ప్రవీణ్ కుమార్, ఆర్‌బిఎస్‌కె నోడల్ ఆఫీసర్ డాక్టర్ అరీఫుల్లా ముఖ్య అతిథులుగా పాల్గొని యూనియన్ కార్యకలాపాలకు తమ మద్దతును తెలిపారు.అదేవిధంగా యూనియన్ రాష్ట్ర కార్యదర్శి జంబాపురం అహరోన్, జోనల్ అధ్యక్షులు పత్తి జయరామసుబ్బారెడ్డి, జోనల్ ఉపాధ్యక్షులు రాఘవేంద్ర రాజు, జిల్లా అధ్యక్షులు శ్రీనివాసులు రెడ్డి, జిల్లా కార్యదర్శి మహబూబ్ బాషా, జిల్లా కోశాధికారి జనార్ధన్, జిల్లా జాయింట్ సెక్రటరీ మాధవీలత పాల్గొన్నారు. అలాగే తాలూకా అధ్యక్షులు నాగలక్ష్మీ రెడ్డి , తాలూకా కార్యదర్శి వీరేంద్ర , తాలూకా కోశాధికారి ఇంతియాజ్ గారు, ఉపాధ్యక్షులు షణ్ముగం గారు, జాయింట్ సెక్రటరీలు శివశంకర్ రెడ్డి , జయరత్నమ్మ, అన్నపూర్ణ, జిల్లా డీఈసీ సభ్యులు శారద నాగెళ్ల , తాలూకా డీఈసీ సభ్యులు హిమబిందు తదితర యూనియన్ నాయకులు, సభ్యులు ఈ కార్యక్రమంలో పాల్గొన్నారు.కార్యక్రమం విజయవంతంగా నిర్వహించబడినందుకు యూనియన్ నాయకులు జిల్లా వైద్య ఆరోగ్య శాఖాధికారులకు మరియు హాజరైన అధికారులకు కృతజ్ఞతలు తెలిపారు.

అన్నమయ్య జిల్లా పరిపాలనను ప్రారంభించిన జిల్లా కలెక్టర్ నిశాంత్ కుమార్

కలెక్టర్‌ను కలిసి శుభాకాంక్షలు తెలిపిన పలువురు ప్రముఖులు

ఎమ్మెల్యే, జిల్లా సంయుక్త కలెక్టర్, ఎస్పీ,అధికారులు, ప్రజా ప్రతినిధులు, సిబ్బంది

విశాలాంధ్ర-మదనపల్లి: ఆంగ్ల నూతన సంవత్సరం ప్రారంభం సందర్భంగా మదనపల్లి కలెక్టరేట్ నుండి అన్నమయ్య జిల్లా పరిపాలనను జిల్లా కలెక్టర్ నిశాంత్ కుమార్ ప్రారంభించారు. గురువారం నూతన సంవత్సరం సందరేగా మదనపల్లె నూతన కలెక్టరేట్‌లోని తన చాంబర్లో ఆసీనులై అన్నమయ్య జిల్లా పరిపాలనను ప్రారంభించారు. ఈ సందర్భంగా వేద పండితులు వేదమంత్రాలతో అన్నమయ్య జిల్లా నూతన కలెక్టరేట్లోకి జిల్లా కలెక్టర్‌కు స్వాగతం పలికారు. అనంతరం మదనపల్లి ఎమ్మెల్యే షాజహాన్ బాషా జిల్లా సంయుక్త కలెక్టర్ ఆదర్శ రాజేంద్రన్, జిల్లా ఎస్పీ ధీరజ్, మదనపల్లి సబ్ కలెక్టర్ చల్లా కళ్యాణి, డిఆర్‌ఓ మధుసూదన్ రావు, వివిధ శాఖల జిల్లా అధికారులు, కలెక్టరేట్ సిబ్బంది, జిల్లా కలెక్టర్ ను కలిసి పుష్పగుచ్చాలు అందించి నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలిపారు.ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూఆంగ్ల నూతన సంవత్సరం 2026 లో అన్నమయ్య జిల్లా సర్వతోముఖాభివృద్ధి చెందుతుందని ఆకాంక్షించారు.జిల్లా అధికారులు అందరూ సమన్వయంతో పనిచేసి జిల్లాకు కేటాయించిన లక్ష్యాలను పూర్తి చేయాలని సూచించారు.

రాయచోటి జిల్లా కేంద్రం మార్పుకు వ్యతిరేకంగా నేడు భారీ ర్యాలీ

విశాలాంధ్ర - రాయచోటి : రాయచోటి జిల్లా కేంద్రాన్ని మదనపల్లికి తరలించిన ప్రభుత్వ నిర్ణయాన్ని వ్యతిరేకిస్తూ శుక్రవారం రాయచోటి ముస్లిం మైనార్టీ నాయకులు నిరసన కార్యక్రమానికి పిలుపునిచ్చారు. ఈ సందర్భంగా రాయచోటి జామియా మస్జిద్ గవర్నమెంట్ సర్కాజీ షరూద్దీన్ మీడియాతో మాట్లాడుతూ, జనవరి 2వ తేదీ నమాజ్ అనంతరం తానా సర్కిల్ నుంచి రాయచోటి తహసిల్దార్ కార్యాలయం వరకు భారీ శాంతి ర్యాలీ నిర్వహించనున్నట్లు తెలిపారు. కుల, మత, పార్టీలకు అతీతంగా రాయచోటి ప్రాంత ప్రజలు పెద్ద ఎత్తున ఈ ర్యాలీలో పాల్గొని తాసిల్దార్‌కు వినతిపత్రం అందజేయనున్నట్లు పేర్కొన్నారు. రాయచోటిని జిల్లా కేంద్రంగా ప్రకటించాలి లేదా రాయచోటిని కడప జిల్లాలో కలపాలన్న రెండు డిమాండ్లలో ఏదో ఒకటిని ప్రభుత్వం తక్షణమే అమలు చేయాలని వారు డిమాండ్ చేశారు.ఈ రెండు డిమాండ్లలో ఏదో ఒకదానిపై ప్రభుత్వం నిర్ణయం తీసుకునే వరకు తమ ఉద్యమం కొనసాగుతుందని, ప్రజల ఆకాంక్షలను విస్మరిస్తే పోరాటాన్ని మరింత ఉధృతం చేస్తామని ఈ సందర్భంగా హెచ్చరించారు.

నూతన సంవత్సరంలో కలిసికట్టుగా ముందుకు పోదాం :ఎంపి, మాజీ ఎమ్మెల్యే

విశాలాంధ్ర - రైల్వేకోడూరు : నూతన 2026 సంవత్సరంలో వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ నాయకులు కార్యకర్తలు మహిళలు అందరం కలిసి కట్టుగా పని చేసి పార్టీని బలోపేతం చెద్దామని రాజంపేట పార్లమెంట్ సభ్యులు కేంద్ర హెూంశాఖ కమిటీ సభ్యులు పెద్దిరెడ్డి వెంకటమిథున్ రెడ్డి, వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర అధికార ప్రతినిధి మాజీ ఎమ్మెల్యే కొరముట్ల శ్రీనివాసులు పిలుపునిచ్చారు.నూతన సంవత్సరాన్ని పురస్కరించుకుని గురువారం ఉదయం వైసిపి నాయకులు వివిఆర్ ఖండ్రిక సహకార సొసైటీ మాజీ ఛైర్మన్ కొండూరు సుదర్శన్ రాజు, వ్యవసాయ మార్కెట్ కమిటీ మాజీ చైర్మన్ ముద్దలూరు సుబ్బరామరాజు తదితరులు తిరుపతి లో ఎంపి ని, రైల్వేకోడూరు పార్టీ కార్యాలయంలో మాజీ ఎమ్మెల్యే ని కలసి పూలబొకె అందజేసి నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలిపి అభిమానాన్ని చాటుకున్నారు.

సుండుపల్లె ఎంఈఓ 2 సస్పెండ్

వంట ఏజెన్సీ తొలగింపు, ఇతరులకు బాధ్యతలు

ఇంచార్జ్ ప్రధానోపాధ్యాయునికి షోకాజు నోటీసు

విశాలాంధ్ర - సుండుపల్లె : రాయవరం ప్రాథమిక పాఠశాలలో విద్యార్థిని విద్యార్థులు తినే ఆహారం కల్తీ అయ్యి సుమారు 34 మంది విద్యార్థులు అస్వస్థత గురికావడంతో మండల విద్యాశాఖ అధికారి-2 రవీంద్ర నాయక్ పై (అంగన్వాడి మిడ్ డే మీల్స్ మధ్యాహ్న భోజన పథకం)చర్యలు తీసుకున్నట్లు ఉన్నతాధికారులు గురువారం ఒక ప్రకటనలో తెలిపారు. బుధవారం మధ్యాహ్నం భోజనం తిని చిన్నారులు కడుపునొప్పి,వాంతులు చేసుకోవడంతో వారిని స్థానిక రాయవారం ప్రాథమిక వైద్య కేంద్రంలో చికిత్స అందించారు.అయితే ఎవరికి ఎటువంటి ప్రమాదం జరగలేదు.వైద్య సిబ్బంది రెండు రోజులపాటు విద్యార్థుల ఇండ్లకు వెళ్లి వారి క్షేమాలు చూడాలని రాజంపేట సబ్ కలెక్టర్ భావన,రాజంపేట టీడిపి ఇన్చార్జి జగన్మోహన్ రాజు,టిడిపి రాష్ట్ర కార్యదర్శి చప్పిడి మహేష్ నాయుడు, మండల అధ్యక్షుడు చప్పిడి రమేష్ నాయుడులు వైద్య సిబ్బందిని ఆదేశించారు.ఈ విషయం సోషల్ మీడియాలో వైరల్ కావడంతో జిల్లా ఉన్నతాధికారులు చర్యలు తీసుకున్నారు.అలాగే ఆ పాఠశాలలో వంట సిబ్బందికి తొలగించి ఇతరులకు బాధ్యతలు అప్పగించారు. ఇంచార్జ్ ప్రధానోపాధ్యాయుడు చెంద్రాయుడుకు షోకాజు నోటీసులు జారీ చేశారు.ఈ విధంగా జరగడంపై వివరణ ఇవ్వాలని ఉన్నతాధికారులు కోరారు.

సెలవు పెట్టినా సస్పెండ్..!

బుధవారం ఎంఈఓ రవీంద్ర నాయక్ సెలవు పెడుతున్నట్లు వాట్సప్ ద్వారా సమాచారం అందించినట్లు తెలిపారు. అధికారికంగా ఉన్నతాధికారులకు సమాచారం లేకపోవడంతో సస్పెండ్ చేసినట్లు తెలిపారు.

వాటర్ గ్రిడ్ పనులను తక్షణమే పూర్తి చేయాలి :జిల్లా కలెక్టర్ డా. శ్రీధర్ చెరుకూరి

విశాలాంధ్ర-కడప కలెక్టరేట్ : చిత్రావతి బ్యాలెన్సింగ్ రిజర్వాయర్ నుండి పులివెందుల నియోజకవర్గ గ్రామాలకు తాగునీరందించే వాటర్ గ్రిడ్ పెండింగ్ పనులను వెంటనే పూర్తి చేయాలని జిల్లా కలెక్టర్ డా. శ్రీధర్ చెరుకూరి సంబంధిత నీటిపారుదల ఇంజినీరింగ్ అధికారులను ఆదేశించారు. గురువారం సాయంత్రం జిల్లా కలెక్టర్ క్యాంపు కార్యాలయంలో.. పులివెందుల వాటర్ గ్రిడ్ పనుల పురోగతిపై.. రెవెన్యూ, ఆర్డబ్ల్యూఎస్ అధికారులు, సంబంధిత ఇంజనీరింగ్ కాంట్రాక్ట్ ప్రాజెక్టు మేనేజర్ లతో జిల్లా కలెక్టర్ డా. శ్రీధర్ చెరుకూరి పవర్ పాయింట్ ప్రెసెంటేషన్ ద్వారా సమీక్షా సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ.. పులివెందుల నియోజకవర్గ పరిధిలోని అన్ని ప్రాంతాలకు ఎలాంటి కొరత లేకుండా చిత్రావతి బ్యాలెన్సింగ్ రిజర్వాయర్ నుండి పులివెందుల వాటర్ గ్రిడ్ పథకం ద్వారా తాగునీటి సదుపాయం, అలాగే గ్రామీణ పట్టణ ప్రాంతాల్లో ప్రజలకు నీటి కొరత లేకుండా ప్రణాళికలు రూపొందించి ప్రాజెక్టు పనులను కూడా దాదాపు పూర్తి చేసి నిర్వహణలోకి తీసుకురావడం జరిగిందన్నారు. ఈ మొదటి వారంలోపే పులివెందుల నియోజకవర్గంలోని అన్ని ప్రాంతాల్లో సమృద్ధిగా తాగునీరు అందేలా.. పెండింగ్ లో ఉన్న తాగునీటి సరఫరా పనులను తక్షణమే పూర్తి చేసి ప్రారంభోత్సవంకు సిద్ధం చేసేలా దృష్టి సారించాలన్నారు. అందుకు సంబంధించి చేపట్టాల్సిన పనులకు ఇంకా ఏవైనా అవసరమైన వనరులను సమకూర్చుకుని తక్షణమే పూర్తి చేయాలన్నారు. కాగా.. కేంద్ర జల్ జీవన్ మిషన్ పథకంలో భాగంగా.. రూ.480 కోట్ల వ్యయంతో చేపట్టిన వాటర్ గ్రిడ్ ప్రాజెక్టు ద్వారా.. పులివెందుల నియోజకవర్గంలో 109 గ్రామ పంచాయతీలలోని 299 గ్రామాలలోని 5.36 లక్షల జనాభా తోపాటు 7 రకాలైన ప్రభుత్వ విద్యా సంస్థలకు అవసరమైన 135 ఎల్‌పీసీడీల మంచి నీటిని నిరంతరాయముగా నీరు అందించే ఉద్దేశ్యంతో పులివెందుల వాటర్ గ్రిడ్ ప్రాజెక్ట్ పనులకు శ్రీకారం చుట్టడం జరిగింది. ఈ ప్రాజెక్టు కు సంబంధించి దాదాపు 2000 కిలోమీటర్ల మేర పైప్ లైన్ వేయడం ద్వారా ఇంటింటికి పార్నపల్లె నీటిని కుళాయి కనెక్షన్ ద్వారా తాగునీటిని అందించనుంది. కాగా ఈ పనులను డిసెంబర్ మాసం చివరి నాటికి పూర్తి కావాల్సి ఉంది. ఇంకా కొద్దిమేర పెండింగ్ లో ఉన్న ఫినిషింగ్ పనుల అసంపూర్తిపై జిల్లా కలెక్టర్ ఆగ్రహం వ్యక్తం చేస్తూ.. ఈ నెల మొదటి వారంలో అసంపూర్తి పనులను తక్షణమే పూర్తి చేయాలని సంబందిత ఇంజనీరింగ్ అధికారులను ఆదేశించారు. ఈ కార్యక్రమంలో పులివెందుల ఆర్డీఓ చిన్నయ్య, ఆర్ డబ్ల్యుఎస్ ఎస్‌ఈ ఏడుకొండలు, ఈఈ శ్రీనివాసులు, డీఈఈలు కిరణ్ కుమార్ రెడ్డి, అంజలీదేవి, ఎంఈఐఎల్ ప్రాజెక్టు మేనేజర్ రవికుమార్, ఏఈఈలు తదితరులు పాల్గొన్నారు.

మాజీ మంత్రి పెద్దిరెడ్డి,ఎంపీ మిథున్ రెడ్డిలని కలిసిన నిస్సార్ అహమ్మద్

విశాలాంధ్ర-మదనపల్లె : నూతన సంవత్సరం-2026ని పురస్కరించుకొని మాజీ మంత్రి పెద్దిరెడ్డి రామచంద్రారెడ్డి, రాజంపేట పార్లమెంటు సభ్యులు మిథున్ రెడ్డిని గురువారం మదనపల్లె వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ సమన్వయకర్త నిస్సార్ అహమ్మద్ మర్యాదపూర్వకంగా కలిశారు. పుంగనూరు నియోజకవర్గం,సదుం మండలం,ఎర్రాతివారి పల్లిలో మాజీ మంత్రి,పుంగనూరు ఎమ్మెల్యే పెద్దిరెడ్డి రామచంద్రారెడ్డి స్వగృహానికి వెళ్లి మాజీ మంత్రి పెద్దిరెడ్డి రామచంద్రారెడ్డి,రాజంపేట పార్లమెంటు సభ్యులు మిథున్ రెడ్డి,తంబళ్లపల్లె ఎమ్మెల్యే పెద్దిరెడ్డి ద్వారకానాథ్ రెడ్డిలకి శుభాకాంక్షలు తెలిపారు.నిస్సార్ అహ్మద్ మాట్లాడుతూ ఎర్రతివారిపల్లెలో నూతన సంవత్సరం వేళ ఆధ్యాత్మిక శోభ సంతరించుకుందన్నారు.ఈ కార్యక్రమంలో మిలటరీ మల్లికార్జున రెడ్డి,కార్యకర్తలు పాల్గొన్నారు.

రెడ్డమ్మ భక్తుల దగ్గర డబ్బులు దంచుకున్నారు..సౌకర్యాలు మరిచారు

విశాలాంధ్ర-గుర్రంకొండ : నూతన సంవత్సరం పురస్కరించుకొని గుర్రంకొండ మండలం చెర్లోపల్లిలో వెలిసిన రెడ్డమ్మ కొండకు వివిధ ప్రాంతాల నుంచి వందలాదిమంది దర్శించుటకు తరలి వచ్చారు కాంట్రాక్టర్ ముందు చూపు లేని వలన వాహనదారులకు తిప్పలు తప్పలేదు ఒక్కొక్క వాహనం దగ్గర రూ.50 వసూలు చేశారు తప్ప వారికి సౌకర్యాలు కల్పించుటకు పూర్తిగా విఫలమయ్యారని వాహనదారులు ఆవేదన వెలిబుచ్చారు. అంతేకాకుండా ట్రాఫిక్ సమస్య వల్ల అమ్మవారి భక్తులు తీవర ఇబ్బందులు గురయ్యారు. కాంట్రాక్టర్కు ముందు చూపు లేని వలనే ఈ దుస్థితి ఏర్పడిందని అన్నారు వాహనాలను సక్రమమైన దారిలో మళ్లించకపోవడంతోనే ఈ ఇబ్బంది పడ్డారు. డబ్బులు అయితే వసూలు చేశారు తప్ప సౌకర్యాలు మరిచారని ఆవేదం తెలియజేశారు.

విద్యార్థి సంఘనాయకులపై రౌడీషీట్‌ను ఎత్తివేయాలి :ఎస్టియు రాష్ట్ర నాయకుడు పి.రమణారెడ్డి

విశాలాంధ్ర-కలసపాడు: ప్రభుత్వ విద్యారంగ పరిరక్షణే ధ్యేయంగా, విద్యార్థుల హక్కులను కాపాడటమే లక్ష్యంగా పనిచేస్తున్న అఖిల భారత విద్యార్థి సమాఖ్య (ఏఐఎస్ఎఫ్) నాయకులపై పెట్టిన రౌడీషీట్ ను వెంటనే ఎత్తివేయాలని ఎస్టియు రాష్ట్ర నాయకుడు, పూర్వపు ఏఐఎస్ఎఫ్ నాయకుడు పి.రమణారెడ్డి ప్రభుత్వాన్ని కోరారు. గురువారం కలసపాడులో రమణారెడ్డి మాట్లాడుతూ గత ప్రభుత్వం అనాలోచితంగా బైజూస్ పేరుతో వేలకోట్లను ఒక ప్రైవేట్ సంస్థకు కట్టబెట్ట దాన్ని వ్యతిరేకిస్తూ, ఆందోళన చేసిన విశాఖకు చెందిన ఏఐఎస్ఎఫ్ మరియు ఏఐవైఎఫ్ విద్యార్థి సంఘనాయకులు అచ్యుతరావు,సాయిబాబు,నాగరాజు,ఎల్లయ్యలపై అప్పటి ప్రభుత్వం అక్రమంగా కేసులు బనాయిస్తే, ప్రస్తుత ప్రభుత్వంలో ఆ కేసులను ఆధారంగా చేసుకుని రౌడీషీట్ పెట్టడం సరికాదన్నారు.ఈ రౌడీషీట్ కారణంగా విద్యార్థులైన వారి భవిష్యత్తు నడి రోడ్డున పడే పరిస్థితి ఉందన్నారు. ప్రజాస్వామ్యంలో విద్యార్థి సంఘాలు ఉపాధ్యాయ సంఘాలు చేసే నిరసనలపై ప్రభుత్వాలు ఉక్కు పాదం మోపడం సరికాదన్నారు. ప్రస్తుత ప్రభుత్వమైనా స్పందించి పై విద్యార్థులపై పెట్టిన రౌడీషీటును వెంటనే ఎత్తివేసేలా తగు చర్యలు తీసుకోవాలని కోరారు.

జిల్లా అధికారులను కలిసిన బ్రహ్మకుమారీలు

విశాలాంధ్ర-కడప కలెక్టరేట్ : బ్రహ్మకుమారీ ప్రదీప అక్కయ్య క్యాలెండర్, డైరీని గురువారం కడప జిల్లా కలెక్టర్ డాక్టర్ చెరుకూరి శ్రీధర్‌కు అందజేశారు. జిల్లా కలెక్టర్‌కు నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలిపారు. జిల్లా ఎస్పీ నచికేత్ విశ్వనాధ్ ను మర్యాదపూర్వకంగా కలిసి డైరీ, క్యాలెండర్‌ను అందజేశారు. ఎమ్మెల్యే మాధవి, తెదేపా పొలిట్ బ్యూరో సభ్యులు ఆర్.శ్రీనివాసరెడ్డికి క్యాలెండర్,డైరీ బహూకరించారు.కడప నగర మేయర్ పాకా సురేష్ ను కార్పొరేషన్ లోని వారి ఛాంబర్లో కలిశారు.ప్రముఖ రోబోటిక్ జాయింట్ రీప్లేస్మెంట్ సర్జన్ డాక్టర్ సి.విద్యాసాగర్ రెడ్డి కి నూతన సంవత్సర క్యాలెండర్,డైరీని బహూకరించారు. వీరితో పాటు జిల్లా అధికారులు, ప్రముఖులను బ్రహ్మ కుమారి అక్కయ్యలు మర్యాదపూర్వకంగా కలిశారు.అలాగే కడప ఓం శాంతినగర్ లోని బ్రహ్మ కుమారీస్ సేవా కేంద్రం నందు రాజయోగిని బీకే గీత దీదీ ఆధ్వర్యంలో 2025 సంవత్సరానికి వీడ్కోలు, కొత్త సంవత్సరానికి ఆహ్వానం పలుకుతూ వేడుకలు నిర్వహించారు. ఈ సందర్భంగా బ్రహ్మ వత్సలు ప్రత్యేక రాజయోగ మెడిటేషన్ చేశారు.

కొత్త సంవత్సర అందరికీ శుభాలు కలగాలి

విశాలాంధ్ర-కడప కార్పొరేషన్ : 2026 కొత్త సంవత్సరం అందరికీ శుభాలు కలగాలని రాష్ట్ర మైనార్టీ తెలుగుదేశం పార్టీ నాయకులు అమీర్ బాబు తెలిపారు. గురువారం తెలుగుదేశం పార్టీ కార్యకర్తలు, నాయకులు అనేకమంది వచ్చి అమీర్ బాబును పూలమాలలు వేసి బొకేలు అందించి శుభాకాంక్షలు తెలిపారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఆంధ్ర ప్రదేశ్ ప్రభుత్వం చంద్రబాబు నాయుడు నాయకత్వంలో అనేక పెట్టుబడులు వస్తున్నాయని ప్రపంచంలోనే ఎక్కడా లేని గూగుల్ డేటా సెంటర్ ఆంధ్ర ప్రదేశ్కు వచ్చిందని పారిశ్రామికవేతలు చంద్రబాబు నాయుడు నమ్మి అనేక పెట్టుబడులు పెడుతున్నారని ఆయన తెలిపారు. 2026 సంవత్సరంలో తెలుగుదేశం పార్టీ కార్యకర్తలకు రాష్ట్ర ప్రజలకు శుభాకాంక్షలు తెలుపుతూ సుఖశాంతులతోనూ ఉజ్వల భవిష్యత్తు కాంక్షిస్తూ శాంతి సౌభాగ్యాలతో ప్రజలందరూ ఉండాలని భగవంతుని ప్రార్థిస్తున్నాను తెలిపారు ఈ కార్యక్రమంలో టిడిపి నాయకులు కొండ సుబ్బయ్య, జనార్దన్ రెడ్డి, బండి జయ శేఖర్, అమూరి బాలదాసు, మైనార్టీ నాయకులు నాజర్ ఆలీ తదితరులు పాల్గొన్నారు.

వీరబల్లి మండలాన్ని రాయచోటి రెవిన్యూ డివిజన్లో కలపాలి : జయరామయ్య

విశాలాంధ్ర - వీరబల్లి : గత కొన్ని సంవత్సరాలుగా వీరబల్లి మండలానికి తీవ్ర అన్యాయం జరిగిందని కనీసం కూటమి ప్రభుత్వంలోనైనా వీరబల్లె మండలాన్ని విజయపథంలో నడిపించాలని అందుకు అనుగుణంగా వీరబల్లి మండలాన్ని రాయచోటి డివిజన్‌లో కలపాలని మండల బీసీ సెల్ అధ్యక్షుడు జయరామయ్య తెలిపారు. రాజంపేట నియోజకవర్గ ఏర్పడినప్పటి నుండి ఇటు వీరబల్లి, అటు సుండుపల్లె మండలాలకు తీవ్ర అన్యాయం చేశారని ఆరోపించారు. ముఖ్యంగా కేవలం 15 కిలోమీటర్ల దూరంలో ఉన్న రాయచోటి డివిజన్ లో కలిపినట్లయితే ప్రజలకు ఇబ్బందులు తప్పుతాయని తెలిపారు. వీరబల్లె మండలాన్ని రాయచోటి డివిజన్‌లో కలపకపోతే ఆందోళనలు చేపడతామని హెచ్చరించారు.

కోలాహలంగా నూతన సంవత్సరం వేడుకలు:వెలిగల్లు పార్క్‌లో యువత కేరింతలు

విశాలాంధ్ర-గాలివీడు: 2026 నూతన సంవత్సరానికి ఘన స్వాగతం పలుకుతూ గాలివీడు మండలంలో ప్రజలు ఉత్సాహంగా వేడుకలు నిర్వహించారు. డిసెంబర్ 31 రాత్రి నుంచే మండల కేంద్రంతో పాటు చుట్టుపక్కల గ్రామాల్లో నూతన సంవత్సర సంబరాలు ప్రారంభమయ్యాయి.యువత పెద్దఎత్తున కూడి కేకులు కట్ చేసి, శుభాకాంక్షలు తెలుపుతూ ఆనందోత్సాహాలతో వేడుకలు జరుపుకున్నారు.జనవరి 1వ తేదీ గురువారం తెల్లవారుజామున మండలంలోని వివిధ దేవాలయాల్లో మహిళలు కుటుంబ సమేతంగా ప్రత్యేక పూజలు నిర్వహించి, కొత్త సంవత్సరం సుఖసంతోషాలతో గడవాలని భగవంతుడిని ప్రార్థించారు.ఆలయాల్లో భక్తుల రద్దీ కనిపించగా, ఆధ్యాత్మిక వాతావరణం నెలకొంది.అనంతరం వెలిగల్లు ప్రాజెక్టు వద్ద ఉన్న ఉద్యానవనానికి ప్రజలు పెద్ద సంఖ్యలో చేరుకున్నారు. పిల్లలు, మహిళలు, పెద్దలు కలిసి కేరింతలు కొడుతూ, ఆటపాటలతో, స్నేహితులతో సందడి చేస్తూ సాయంకాలం వరకు ఆనందంగా గడిపారు. ముఖ్యంగా యువత ఉత్సాహంగా నినాదాలు చేస్తూ నూతన సంవత్సరానికి స్వాగతం పలికారు.ఈ సందర్భంగా పార్క్ పరిసర ప్రాంతాలు కోలాహలంగా మారగా, నూతన సంవత్సర వేడుకలు గాలివీడు మండలంలో ప్రశాంతంగా, ఉత్సాహభరితంగా సాగాయి. ప్రజలు పరస్పరం శుభాకాంక్షలు తెలుపుకుంటూ కొత్త ఏడాది శుభప్రదంగా ఉండాలని ఆకాంక్షించారు. నూతన సంవత్సరం సందర్భంగా ఎలాంటి అవాంఛనీయ సంఘటనలు చోటు చేసుకుండా ఎస్సై నరసింహా రెడ్డి పటిష్ఠ బందోబస్తును ఏర్పాటు చేశారు.

వృద్ధాశ్రమంలో అల్పాహారం పంపిణీ

విశాలాంధ్ర-చింతకొమ్మదిన్నె : కడప జిల్లా చింతకొమ్మదిన్నె మండలంలోని అజాద్ నగర్‌లో ఉండే బృంద వృద్ధాశ్రమంలో వృద్ధులకు అల్పాహారము సీనియర్ నాయకులు వైసిపి పెంచల్ రెడ్డి బృందా వృద్ధాశ్రమంలో అల్పాహారం ఏర్పాటు చేసి ఉన్నారు ప్రతి సంవత్సరము నూతన సంవత్సర పురస్కరించుకొని జనవరి ఒకటో తారీఖున వృద్ధులకు అన్న వితరణ లేక అల్పాహారం ఏర్పాటు చేస్తూ ఉంటారు ఇలాంటి వృద్ధులకు చేయడము నా అదృష్టంగా భావించుకొని ప్రతి సంవత్సరం నేను పేద వృద్ధాశ్రమం యొక్క సహాయం చేస్తూ అన్న వితరణగానే అల్పాహారం ఏర్పాటు చేస్తూ ఉంటాను ఇలాంటి సహాయం చేయడం వృద్ధులు దైవంతో సమానము ఈ అవకాశం ఇచ్చిన బృందావృద్ధాశ్రమ నిర్వాహకులు అట్లానే బాలసుబ్బయ్యకి సుధారాణికి కృతజ్ఞతలు తెలియజేస్తున్నాను సీనియర్ వైసీపీ నాయకులు పెంచల్ రెడ్డి పాల్గొన్నారు.

అంబరాన్నంటిన నూతన సంవత్సర సంబరాలు : ఎమ్మెల్సీ భూమిరెడ్డి రామగోపాల్ రెడ్డికి శుభాకాంక్షల వెల్లువ

విశాలాంధ్ర- పులివెందుల:2026 నూతన సంవత్సర వేడుకలు పులివెందుల పట్టణంలో ఘనంగా నిర్వహించబడ్డాయి. ఈ సందర్భంగా పులివెందులలోని శాసనమండలి సభ్యులు భూమిరెడ్డి రామగోపాల్ రెడ్డి నివాసానికి ప్రజలు, ప్రజాప్రతినిధులు, అధికారులు, పార్టీ నాయకులతో కోలాహలంగా కనబడింది. కొత్త సంవత్సర శుభాకాంక్షలు తెలియజేయడానికి ఉదయం నుంచే వివిధ వర్గాలకు చెందిన వారు పెద్ద సంఖ్యలో తరలివచ్చారు.జిల్లా స్థాయి అధికారులతో పాటు మండల, విభాగాల అధికారులు ఎమ్మెల్సీ ని మర్యాదపూర్వకంగా కలసి 2026 నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలియజేశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్సీ భూమిరెడ్డి రామగోపాల్ రెడ్డి ప్రతి ఒక్కరినీ ఆప్యాయంగా పలకరిస్తూ శుభాకాంక్షలు స్వీకరించారు. ప్రజల ఆకాంక్షలకు అనుగుణంగా పాలన సాగాలన్నదే తమ లక్ష్యమని, నూతన సంవత్సరం రాష్ట్రానికి, జిల్లాకు శాంతి, సమృద్ధి, అభివృద్ధిని తీసుకురావాలని ఆకాంక్షించారు.

ప్రజలతో మమేకమైన ఎమ్మెల్సీ

నూతన సంవత్సర వేడుకల సందర్భంగా ఎమ్మెల్సీ ప్రజలతో నేరుగా మమేకమై వారి సమస్యలు, అభిప్రాయాలను తెలుసుకున్నారు. వివిధ వర్గాలకు చెందిన కార్యకర్తలు, అభిమానులు, ఉపాధ్యాయ సంఘాల ప్రతినిధులు, ఉద్యోగ సంఘాల నాయకులతో ప్రత్యేకంగా మాట్లాడారు. ప్రజాసేవే లక్ష్యంగా గతంలో చేసిన కార్యక్రమాలు, రాబోయే రోజుల్లో చేపట్టబోయే అభివృద్ధి చర్యలపై కూడా సంక్షిప్తంగా చర్చించారు. దూర ప్రాంతాల నుంచి వచ్చిన కార్యకర్తలు, అభిమానులు, అధికారులు ఇబ్బంది పడకుండా ఎమ్మెల్సీ భూమిరెడ్డి రామగోపాల్ రెడ్డి ప్రత్యేకంగా ప్రేమపూర్వక విందు ఏర్పాటు చేశారు. ఈ కార్యక్రమంలోపులివెందుల ఆర్డీఓ జి. చిన్నయ్య,జిల్లా విద్యాశాఖ అధికారి శంషుద్దీన్,ఆర్‌టీఓ ప్రసాద్,పులివెందుల తాసిల్దార్ నజీర్ అహ్మద్,వేంపల్లి తాసిల్దార్ హరినాథ్ రెడ్డి,సింహాద్రిపురం తాసిల్దార్ సాయినాథ రెడ్డి, రెవెన్యూ శాఖ అధికారులు, సిబ్బంది,ఉపాధ్యాయ సంఘాల నాయకులు,ఉపాధ్యాయులు,వివిధ శాఖల జిల్లా అధికారులు,కమిషన్ సభ్యులు శ్రీపతి బాబు,గ్రంథాలయ చైర్మన్ భాను ప్రకాష్, కూటమి పార్టీ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

నూతన సంవత్సర సందర్భంగా మాజీ ఉపముఖ్యమంత్రికి శుభాకాంక్షలు తెలిపిన ప్రముఖులు

విశాలాంధ్ర-కడప కార్పొరేషన్ : మాజీ డిప్యూటీ సీఎం అంజాద్ భాషాని, వైఎస్ఆర్సిపి రాష్ట్ర నాయకులు మాసిమబాబుని కడప నగర మేయర్ పాక సురేష్ కుమార్, వైఎస్ఆర్ సీపీ నాయకులు కార్పొరేటర్ బాలస్వామి రెడ్డి, రెడ్డయ్య కలిసి నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలిపారు. కార్పొరేటర్లు షఫీ, అజమతుల్లా, జిల్లా ఉపాధ్యక్షులు దాసరి శివ, బంగారు నాగయ్య, వైఎస్ఆర్సిపి నాయకులు రమేష్ రెడ్డి, చంద్ర, ఈటె రామచంద్రయ్య, పులి సునీల్ కుమార్, శివకోటి రెడ్డి, బండి ప్రసాద్, మల్లికార్జున, సుధాకర్ రెడ్డి కెసిఆర్ కన్‌స్ట్రక్షన్, రామలక్ష్మణరెడ్డి మేయర్‌కి నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలిపారు.

తల సేమియా వ్యాధిగ్రస్తుడికి ఆర్థిక సహాయం

విశాలాంధ్ర- చిట్వేలి: మండల పరిధిలోని మైలపల్లి పంచాయతీ ఎం రాచపల్లికు చెందిన గడ్డం తిరుపాల్ రాజు, సరస్వతి ల కుమారుడు దినేష్ పుట్టుకతోనే తలిసేమియా వ్యాధితో బాధపడుతుండగా అతని వైద్యం కొరకు దినేష్ కు 13 సంవత్సరాలు వయసు వచ్చిన తర్వాత వైద్యం చేయవచ్చు అని వైద్యులు సూచించడంతో ఇన్ని రోజులు వేచి చూడడం జరిగింది. అయితే రెక్కాడితే కానీ డొక్కాడని నిరుపేద కుటుంబం బిడ్డను బ్రతికించుకునేందుకు వైద్యం చేయించుకునే సమయం వచ్చిన అందుకు అయ్యే ఖర్చులు అధిక మొత్తంలో సుమారు 40 లక్షలు పైగా అవుతుందనడంతో దిక్కు తోచని స్థితిలో ఆ కుటుంబ సభ్యులు ఆదుకునే దాతలు కోసం కన్నీళ్ళతో నిండిన ఆ కళ్ళు ఎదురుచూపులు చూడసాగాయి. అన్నిటిలో తమ వంతు అంటూ ముందుకు వచ్చే చిట్వేల్ హెల్ప్ లైన్ సొసైటీ వారు గురువారం కొంతమేర ఆర్థిక సహాయం చేయగా, ఈ పెద్ద సమస్యకు సమకూర్చాలంటే దాతలతో పాటు రాజకీయ నాయకుల అండ, ప్రభుత్వం వైపు నుండి సహాయం వస్తే గాని కన్నీటి పర్యంతం అవుతున్న కుటుంబాన్ని ఆదుకోలేమని పలువురు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. కావున పెద్ద మనసుతో ఆర్థిక సహాయం చేసి కుటుంబాన్ని ఆదుకొని ఆ తల్లికి బిడ్డను ఆరోగ్యవంతంగా ఇవ్వాలని కోరుకుంటున్నారు. ముందుగా ఆర్థిక సహాయం అందజేసిన సి హెచ్ ఎస్ సభ్యులు శివారెడ్డి, గాడి ఇంతియాజ్, పెంచలయ్య, వరుణ్ మరియు సిహెచ్ఎస్ సభ్యులు పాల్గొన్నారు.

రికార్డు స్థాయిలో లడ్డూల విక్రయం

విశాలాంధ్ర-తిరుమల కల్చరల్: 2025 సంవత్సరంలో శ్రీవారి లడ్డూ ప్రసాదాలు రికార్డుస్థాయిలో విక్రయించబడ్డాయి. 2024వ సంవత్సరంతో పోల్చితే 10 శాతం అధికంగా లడ్డూలను భక్తులకు విక్రయించడం జరిగింది. గత ఏడాది 12.15 కోట్ల లడ్డూలను విక్రయించగా ఈ ఏడాది 13.52 కోట్ల లడ్డూలను టీటీడీ భక్తులకు విక్రయించింది. అంటే గత ఏడాదితో పోల్చితే 1.37 కోట్ల లడ్డూలను ఈ ఏడాది అదనంగా భక్తులకు విక్రయించడం జరిగింది. గత దశాబ్దకాలంలో ఎన్నడూ లేనివిధంగా 2025 డిసెంబర్ 27వ తేదిన అత్యధికంగా 5.13 లక్షల లడ్డూలను భక్తులు కొనుగోలు చేశారు. గత పదేళ్లలో ఇదే అత్యధిక విక్రయం. టీటీడీ గత సంవత్సరం గా ప్రతిరోజూ 4 లక్షల వరకూ లడ్డూలను తయారు చేస్తోంది. ముఖ్యమైన రోజుల్లో 8 లక్షల నుండి 10 లక్షల లడ్డూల వరకు (బఫర్) భక్తలకు అందుబాటులో ఉంచుతోంది. 700 మంది శ్రీవైష్ణవ బ్రహ్మణులు శ్రీవారి పోటులో రెండు షిఫ్టుల్లో 24 గంటలు శ్రమిస్తూ నియమ, నిష్టలతో స్వామివారి లడ్డూ ప్రసాదాలను తయారు చేస్తారు. ఇటీవల కాలంలో లడ్డూల నాణ్యత, రుచి పెరగడంపై భక్తులు సంతోషం వ్యక్తం చేస్తున్నారు.

డీసీసీ బ్యాంక్ చైర్మన్‌కు వెల్లువెత్తిన అభినందనలు..

విశాలాంధ్ర -అట్లూరు: బద్వేల్ నియోజకవర్గంలో న్యూ ఇయర్ వేడుకలు అంబరాన్ని అంటాయి. 2026 నూతన సంవత్సరం సందర్భంగా నియోజకవర్గంలోని తెలుగుదేశం పార్టీ నాయకులు, కార్యకర్తలు, మంచూరు సూర్యనారాయణ రెడ్డి అభిమానులు ఉమ్మడి కడప జిల్లా డీసీసీ బ్యాంక్ చైర్మన్ మంచూరు సూర్యనారాయణ రెడ్డిను వేకువ జామునుంచే పెద్ద ఎత్తున తెలుగుదేశం పార్టీ కార్యకర్తలు కరచారం చేసి పూల మాలలు, బొకేలు, దుశ్శాలువలతో వాళ్లతో ఘనంగా సత్కరించి నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలిపారు. ఈ సందర్భంగా డీసీసీ బ్యాంక్ చైర్మన్ మంచూరు సూర్యనారాయణ రెడ్డి మాట్లాడుతూ రాబోయే స్థానిక సంస్థల ఎన్నికల్లో అట్లూరు,బద్వేల్, గోపవరం, బి.కోడూరు, పోరుమామిళ్ల, కలసపాడు, కాసినాయన మండలాలలో తిరిగి తెలుగుదేశం పార్టీనీ బలోపేతం చేసి స్థానిక సంస్థల ఎన్నికల్లో విజయం సాధిస్తామని ధీమా వ్యక్తం చేశారు. నియోజకవర్గ ప్రజలు తనపై చూపిస్తున్న అభిమానాన్ని జీవితంలో మరచిపోనన్నారు. నిత్యం ప్రజలకు అందుబాటులో ఉంటూ నియోజకవర్గ అభివృద్ధికి బాటలు వేస్తానని తెలియజేశారు. ప్రధానంగా నియోజకవర్గంలో ఉన్నటువంటి చిన్నపాటి అసమ్మతులు తొలగిపోయేలా అందరికీ సముచిత స్థానం కేటాయించడం జరుగుతుందన్నారు. ఈ కార్యక్రమంలో బద్వేల్ నియోజకవర్గం లోని అన్ని మండలాల కార్యకర్తలు ముఖ్య నాయకులు నేతలు పాల్గొన్నారు.

స్థానిక సంస్థల ఎన్నికల్లో సత్తా చాటాలి..

వైసిపి మండల పరిశీలకుడు గిరిధర్ రెడ్డి

విశాలాంధ్ర -మైలవరం : త్వరలో జరగనున్న స్థానిక సంస్థల ఎన్నికల్లో వైసీపీ పార్టీ అభ్యర్థులు గెలిచి సత్తా చాటాలని మండల వైసీపీ పరిశీలకులు గిరిధర్ రెడ్డి పేర్కొన్నారు. గురువారం ఉదయం జమ్మలమడుగు లోని వైసీపీ కార్యాలయంలో నియోజవర్గంలోని వైసీపీ కార్యకర్తలు,నాయకులు గిరిధర్ రెడ్డి కి నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలిపారు. ఈ సందర్భంగా మండలంలోని నక్కవానిపల్లి గ్రామానికి చెందిన శివశంకర్ రెడ్డి, నరసింహారెడ్డి లు వైసిపి నేత గిరిధర్ రెడ్డికి నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలిపి ఘనంగా సన్మానించారు. ఈ సందర్భంగా గిరిధర్ రెడ్డి మాట్లాడుతూ రానున్న ఎన్నికలలో వైసీపీ పార్టీ సత్తా చాటాలని అందుకు ఇప్పటినుంచి కృషి చేయాలని పార్టీ నేతలను కోరారు. కార్యకర్తలకు ఎలాంటి ఇబ్బంది కలిగిన తాము అండగా ఉంటామని ఏవైనా సమస్యలు ఉంటే తమ దృష్టికి తీసుకువస్తే ఎమ్మెల్సీ తీసుకెళ్లి సమస్య పరిష్కారానికి కృషి చేస్తామని హామీ ఇచ్చారు.ఈ కార్యక్రమంలో వైసీపీ నేతలు నక్కొని పల్లె శివ శంకర్ రెడ్డి ఈశ్వర్ రెడ్డి,రంగారెడ్డి, రామకృష్ణ, గురు మోహన్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

పెంచల నరసింహ స్వామిని దర్శించుకున్న పుత్తా..

విశాలాంధ్ర - ఎర్రగుంట్ల : శాసనమండలి మాజీ సభ్యులు, తెదేపా రాష్ట్ర ఉపాధ్యక్షులు పుత్తా నరసింహారెడ్డి గురువారం నెల్లూరు జిల్లా రాపూరు సమీపంలోని పెంచలకోన శ్రీ లక్ష్మీనరసింహస్వామిని దర్శించుకున్నారు. పుత్తా దంపతులు స్వామి, అమ్మవార్లకు ప్రత్యేక పూజలు నిర్వహించి తీర్థప్రసాదాలు స్వీకరించారు. ఈ సందర్భంగా నరసింహారెడ్డి మాట్లాడుతూ ఈ ఏడాది రాష్ట్ర ప్రజలు సు భిక్షం గా ఉండాలని, కర్షకుల లోగిళ్లో పాడిపంటలతో తులతూగాలని లక్ష్మీ నరసింహ స్వామిని వేడుకున్నట్లు తెలిపారు. భగవంతుని కృపతో కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు సంక్షేమ పథకాలు అమలు చేయడంతో పాటు అభివృద్ధి పనులు నిరాటంకంగా కొనసాగిస్తుండడం శుభపరిణామం అన్నారు. పుత్తా వెంట పలువురు సన్నిహితులు ఉన్నారు.

ప్రజల ముఖంలో చిరునవ్వులు

విశాలాంధ్ర-పోరుమామిళ్ల రూరల్ : బడుగు బలహీన వర్గాల పేద ప్రజల ముఖంలో చిరునవ్వులు పూయిం చడమే ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు ఏకైక లక్ష్యమని ఆదిశగా అడుగులువేయించేందుకుతామంతా కృషి చేస్తున్నట్లు బద్వేలు మాజీ ఎమ్మెల్యే విజయమ్మ,పోరుమామిళ్ల మేజర్ గ్రామపంచాయతీ సర్పంచ్ యనమల సుధాకర్ పేర్కొన్నారు. నూతన సంవత్సర వేడుకలను పురస్కరించుకుని పోరుమామిళ్ల కు విచ్చేసిన మాజీ ఎమ్మెల్యే విజ యమ్మను భారీ పూలమాలలతో బుకేలతో శాలువాలతో ఘనంగా సన్మానించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ కూటమి ప్రభుత్వం ఇచ్చిన హామీలను ప్రజలకు చెప్పిన ట్లుగా అమలుపరుస్తుందన్నారు. అన్ని వర్గాల ప్రజలకు సంక్షేమ పథకాలు అందించడమే చంద్రబాబులక్ష్య మన్నారు. ఇప్పటికే బద్వేలు,పోరుమామిళ్ల పట్టణాల్లో అభివృద్ధి వేగంగా జరుగుతోందన్నారు. రోడ్లవిస్తరణ వీధిలైట్లు,త్రాగునీటి సరఫరా, ప్రజా సమస్యల పరిష్కారానికి చేసిన కృషి అమోఘమన్నారు. మాజీ ఎమ్మెల్యేవిజయమ్మ,బద్వేలుఇంచార్జి రితీష్ రెడ్డి సహకారంతో ఇంకా అభివృద్ధిచేస్తామన్నారు.పట్టణంలో ట్రాఫిక్ సమస్య పరిష్కారానికి ప్రత్యే కప్రణాళిక రూపొందిస్తున్నామన్నారు. ముఖ్యమంత్రి చంద్రబాబు, లోకేష్ నాయుడుబద్వేలు నియోజకవర్గ అభివృద్ధి కి సంపూర్ణ సహ కారం అందిస్తున్నారు. ప్రతి కుటుంబంలో సుఖసంతోషాలతో, ఆయురారోగ్యా లతో ఏడాదిపాటుఎలాంటి ఆపదలు చోటుచేసుకోకుండా ఉండాలని కోరారు. ఈ కార్యక్రమంలో తెలుగు దేశం పార్టీ నాయకులు పాల్గొన్నారు.

నూతన సంవత్సరానికి మేయర్‌ను కలిసిన ప్రముఖులు

విశాలాంధ్ర-కడప కార్పొరేషన్ : నూతన సంవత్సరం సందర్భంగా కడప నగరపాలక సంస్థలోని మేయర్ ఛాంబర్‌లో గురువారం కడప నగరపాలక సంస్థ కమిషనర్ మనోజ్ రెడ్డి, అడిషనల్ కమిషనర్ రాకేష్ చంద్ర, డిప్యూటీ కమిషనర్ రాంబాబు కడప నగర మేయర్, ఎస్ ఈ చెన్నకేశవరెడ్డి, ఈ ఈ విజయ్ కుమార్ రెడ్డి, రెవిన్యూ విభాగ అధికారులు సిబ్బంది పాక సురేష్ కుమార్ ని మర్యాదపూర్వకంగా కలుసుకొని నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలియజేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ గడిచిన ఏడాది లాగా ఈ కొత్త సంవత్సరంలో కూడా ఆయురారోగ్యాలతో అందరితో కలిసిమెలిసి అభివృద్ధికి కృషి చేయాలని కోరారు.

విశ్వప్రగతి చిట్ ఫండ్స్ కార్యాలయంలో ఘనంగా వేడుకలు!

విశాలాంధ్ర-కడప కార్పొరేషన్ : కడప నగరంలోని ఎన్జీవో కాలనీలో ఉన్న విశ్వప్రగతి చిట్ ఫండ్స్ ప్రైవేట్ లిమిటెడ్ కార్యాలయంలో, నూతన సంవత్సర వేడుకలు. ఘనంగా నిర్వహించారు. మేనేజింగ్ డైరెక్టర్ తుంగ రమణయ్య, డైరెక్టర్ తుంగ వెంకటేష్ సమక్షంలో కేక్ కటింగ్ వేడుక అత్యంత ఉత్సాహంగా నిర్వహించబడింది. సంస్థ అభివృద్ధిలో భాగస్వాములైన సిబ్బంది అందరికీ మరియు మాపై నమ్మకం ఉంచిన కస్టమర్లకు ఈ సందర్భంగా ధన్యవాదాలు తెలియజేస్తున్నామన్నారు. గడచిన 2025 లాగానే ప్రస్తుత నూతన సంవత్సరం కూడా అలాగే ముందుకెళ్లాలని రాబోయే రోజుల్లో మరిన్ని విజయాలు అందుకోవాలని ఆకాంక్షిస్తున్నాము.

రవీంద్రారెడ్డి కార్యాలయంలో ఘనంగా నూతన సంవత్సర వేడుకలు

విశాలాంధ్ర-పోరుమామిళ్ల రూరల్ : పోరుమామిళ్ల పట్టణంలో ని బద్వేల్ మార్కెట్ యార్డ్ వైస్ చైర్మన్ బసిరెడ్డి రవీంద్రారెడ్డి కార్యాలయంలో నూతన సంవత్సర వేడుకలు ఘనంగా నిర్వహించారు. నియోజకవర్గంలోని ప్రజలు,నాయకులు, కార్యకర్తలు భారీగా పాల్గొని నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలిపారు. అనంతరం కేక్ కట్ చేసి సంబరాలు చేసుకున్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. తనపై అభిమానంతో వచ్చి శుభాకాంక్షలు తెలిపిన ప్రతి ఒక్కరికి కృతజ్ఞతలు తెలిపారు.నూతన సంవత్సరంలో ప్రతి ఒక్కరు అభివృద్ధి చెందాలని ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో వందల మంది కార్యకర్తలు పాల్గొన్నారు.

సుండుపల్లె టీడీపీ కార్యాలయంలో ఘనంగా నూతన సంవత్సర వేడుకలు

విశాలాంధ్ర - సుండుపల్లె : మండల కేంద్రంలోని తెలుగుదేశం పార్టీ కార్యాలయంలో గురువారం 2026 నూతన సంవత్సరం వేడుకలను మండల టిడిపి అధ్యక్షులు చప్పిడి రమేష్ నాయుడు, రాష్ట్ర కార్యదర్శి చప్పిడి మహేష్ నాయుడుల ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు.భారీ కేక్ కట్ చేసి అందరికీ స్వీట్లు పంపిణీ చేసి నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలియజేశారు. మండలంలోని పలువురు కూటమి నాయకులు, కార్యకర్తలు నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలియజేశారు. కార్యక్రమంలో మండలంలోని కూటమి నాయకులు, కార్యకర్తలు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

ఎమ్మెల్యేకి నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలియజేసిన బసిరెడ్డి

విశాలాంధ్ర-కడప కలెక్టరేట్ : కడప ఎమ్మెల్యే మాధవిరెడ్డిని టిడిపి రాష్ట్ర పోలిట్ బ్యూరో సభ్యుడు రెడ్డప్ప గారి శ్రీనివాసులరెడ్డిని స్థానిక భగత్ సింగ్ నగర్‌లో ఉన్న శ్రీ దిన్నెపాటి బసిరెడ్డి వికాస్ స్కూల్ అధినేత దిన్నె పాటి బసిరెడ్డి వారిని కలిసి పూల మొక్కను అందజేసి నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలియజేశారు. ఈ సందంర్భంగా వారు మాట్లాడుతూ కొత్త ఏడాది అందరూ ఆరోగ్యాలతో పాటు అద్భుత విజయాలు సాధించాలని ఆయన పేర్కొన్నారు.

నూతన ఉత్సాహంతో ముందుకు సాగుదాం

రాజంపేట ప్రెస్ క్లబ్ ఆధ్వర్యంలో ఘనంగా నూతన సంవత్సర వేడుకలు

విశాలాంధ్ర -రాజంపేట: సమాజ శ్రేయస్సు కోసం పనిచేస్తున్న పాత్రికేయులు నూతన సంవత్సరం ఉత్సాహంతో ముందుకు వెళ్లాలని రాజంపేట ప్రెస్ క్లబ్ గౌరవ అధ్యక్షులు ఇండ్లూరి వెంకట రెడ్డి,ప్రెస్ క్లబ్ అధ్యక్షులు భాస్కర్ అన్నారు. గురువారం రాజంపేట ప్రెస్ క్లబ్ ఆధ్వర్యంలో 2026 నూతన సంవత్సర వేడుకలను ఘనంగా నిర్వహించారు. ముందుగా న్యూ ఇయర్ కేక్ కట్ చేసి కమిటీ సభ్యులు శుభాకాంక్షలు తెలుపుకున్నారు. ఈ సందరరేగా వారు మాట్లాడుతూ గ్రామీణ, పట్టణ ప్రాంతాలలో ఉన్నటువంటి ప్రధానమైన ప్రజా సమస్యలను గుర్తించి వాటిని పరిష్కరించే దిశగా అడుగులు వెయ్యాలన్నారు. ప్రధానంగా కుటుంబ భద్రతను దృష్టిలో పెట్టుకొని వృత్తిలో మెలుకువలు పాటించాలన్నారు. పాత్రికేయులపై జరిగే భౌతిక దాడులను అరికట్టాలంటే కమిటీ సభ్యులు అందరూ ఐకమత్యంగా ఉండాలన్నారు. ఈ కార్యక్రమంలో ఉపాధ్యక్షులు శివ నాయుడు, ఓబులేసు, ప్రధాన కార్యదర్శి మందా శివయ్య, కోశాధికారి సునీల్, కార్యనిర్వాహక కార్యదర్శులు కళ్యాణ్, నాగేంద్ర ప్రసాద్, శ్రీహరి, సీనియర్ పాత్రికేయులు, శ్రీనివాసులు ఆచారి, రాయలు, కమిటీ సభ్యులు వెంకటసుబ్బయ్య, దుర్గయ్య, నరసింహ, దివాకర్ తదితరులు పాల్గొన్నారు.

రెవెన్యూ గ్రామ సభలు విజయవంతం చేయాలి: తహశీల్దారు

విశాలాంధ్ర- బ్రహ్మంగారి మఠం : మండలములోని అన్ని గ్రామ పంచాయతీలలో జరిగే రెవెన్యూ గ్రామ సర్వేలు విజయవంతం చేయాలని బ్రహ్మంగారి మఠం మండల పరిధిలోని జంగంరాజు పల్లె ఆ గ్రామ ప్రజలకు అవగాహన కార్యక్రమాన్ని చేపట్టారు. రెవెన్యూ గ్రామమునకు సంబంధించి రీ-సర్వే అవగాహన ర్యాలీ తాహశీల్దార్ కార్తీక్ గ్రామ సభను పైన జంగంరాజు పల్లి గ్రామ సచివాలయము నందు రీ సర్వే గ్రామసభలపై రాష్ట్ర ప్రభుత్వం జనవరి రెండో తేదీ నుండి గ్రామ సభలు ఉంటాయన్నారు. రీ-సర్వే పై గ్రామ సభను నిర్వహించి, సదరు గ్రామసభలో రీ-సర్వే యొక్క ముఖ్య ఉద్దేశ్యము మరియు ప్రాముఖ్యతను రైతులందరికీ తెలియజేసియున్నారు. సదరు రెవెన్యూ గ్రామ రీ-సర్వే 02.01. నుండి ప్రారంభించడం జరుగుతుందని తెలియజేసి, ముందుగా రైతులకు తెలియజేసిన జరుగుతుందని భూ-ఆధారాలతో భూముల వద్ద హాజరై, తమ యొక్క హద్దులకు సర్వే బృందమునకు చూపించి, తమ యొక్క వివరములను నమోదు చేసుకొనవలసినదిగా తెలియజేసియున్నారు. ఈ గ్రామ సభలో రీ-సర్వే డిప్యూటీ తహశీల్దారు జాన్సన్ , రీ సర్వే డిప్యూటీ తాహశీల్దార్ సాంబశివారెడ్డి మండల సర్వేయర్ జోషిరాజ్, రెవెన్యూ ఇన్స్పెక్టరు, కృష్ణ వీఆర్వోలు గ్రామ సర్వేయరు పాల్గొన్నారు.

ఏపీ రైతు సంఘం కేలండర్ ఆవిష్కరణ

విశాలాంధ్ర-కడప రూరల్: ఆంధ్రప్రదేశ్ రైతు సంఘం కాలమానిని జిల్లా వ్యవసాయ అధికారి చంద్రనాయక్ ఆవిష్కరించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రైతు సంఘం వారు రైతాంగ సమస్యల పట్ల నిరంతరం దృష్టి పెడుతూ సమస్యల పరిష్కారం కొరకు అధికారుల వద్దకు సమస్యలు తీసుకొని వచ్చి పరిష్కారానికి చొరవ చూపడం అభినందనీయమని అధికారులు ఎక్కడైనా రైతులకు ఇబ్బంది కలిగిస్తే మా దృష్టికి తీసుకు రావలసిందిగా ఆయన ఈ తెలియజేశారు. మరొకరు ఆంధ్రప్రదేశ్ రైతు సంఘం చేస్తున్న కృషిని కొనియాడారు, ఈ కార్యక్రమంలో రైతు సంఘం జిల్లా అధ్యక్షులు ఎం వి సుబ్బారెడ్డి, జిల్లా ఉపాధ్యక్షులు కట్టాయా నాగయ్య, ఈ బాలచంద్రయ్య, టీ రామ్మోహన్ రెడ్డి, చిలుంగారి పెద్ద పుల్లయ్య, జిల్లా సమితి సభ్యులు రామాంజనేయరెడ్డి, సాంబశివారెడ్డి తదితరులు పాల్గొన్నారు.

కూటమి కార్యాలయంలో న్యూ ఇయర్ సంబరాలు

విశాలాంధ్ర- ఎర్రగుంట్ల : స్థానిక కడప రోడ్డులోని ఎన్డీఏ కూటమి కార్యాలయంలో గురువారం ఆ పార్టీ ల శ్రేణులు న్యూ ఇయర్ వేడుకలు ఘనంగా జరుపుకున్నాయి. మండల కూటమి పర్యవేక్షకులు తప్పెట్ల మధుసూదన్ రెడ్డిని పూలమాలలతో కూటమి శ్రేణులు ముంచెత్తాయి. తప్పెట్లను సత్కరించేందుకు పోటీలు పడ్డ శ్రేణులు మధు తో కరచాలనం చేసేందుకు ఉత్సాహం చూపారు. తొలుత భారీ కేక్ కట్ చేసిన మధు పలువురికి మిఠాయిలు తినిపించి అందరికీ నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలిపారు. బాణాసంచా కాల్చి కేరింతలు కొట్టారు. ఈ సందర్భంగా మధు మాట్లాడుతూ ఈ ఏడాది ప్రజలు సుఖ సంతోషాలతో వర్ధిల్లాలని ఆకాంక్షించారు. రైతుల లోగిళ్లో పాడిపంటలతో తులతూగాలని, ప్రతి ఒక్కరికి భగవంతుడు సంపూర్ణ ఆయుష్షు, ఆరోగ్యాలు ప్రసాదించాలని పరమాత్మను ప్రార్థించినట్లు మధు పేర్కొన్నారు. కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు ప్రజా సంక్షేమం కోసం పాటుపడుతుండటం హర్షనీయమన్నారు.

బ్రహ్మంగారి ఆలయంలో పోటెత్తిన భక్తులు

విశాలాంధ్ర-బ్రహ్మంగారి మఠం : బ్రహ్మకు పుణ్యక్షేత్రమైన వీరబ్రహ్మేంద్ర స్వాముల వారి ఆలయంలో భక్తులు ఉదయం నుండి తెల్లవారుజాము నుండి భారీగా క్యూలైన్స్ దర్శనం కోసం బారులు తీశారు నూతన ఆంగ్ల సంవత్సరం శుభ సందర్భంగా వివిధ ప్రాంతాల నుండి రాష్ట్రాల నుండి భూత భవిష్యత్ వర్తకాలాన్ని జరిగింది జరగబోయేది భక్తులకు చాటిన కాలజ్ఞాని శ్రీమద్విరాట్ పోతులూరి వీరబ్రహ్మేంద్ర స్వాముల వారిని, మాత శ్రీ గోవింద మాంబా సమేత దర్శించుకున్నారు. భక్తులతో ఆలయమంతా కిక్కిరిసినది భక్తుల కొరకు ప్రత్యేకంగా దర్శనానికి ఆలయం మేనేజర్ ఈశ్వరయ్య ఆచారి ప్రత్యేకంగా దర్శనం కల్పించారు. ఆలయ అర్చకులతో భక్తులకుతీర్థప్రసాదాలను ఆంగ్ల సంవత్సర శుభాకాంక్షలు రైతులు పాడిపంటలతో సుఖ సంతోషాలతో ఆనందంగా గడపాలని వారి కుటుంబానికి ఎల్లవేళలా బ్రహ్మంగారి ఆశీస్సులు కలిగి ఉండాలని అర్చకులు ప్రత్యేక పూజలు చేపట్టారు అనంతరం జగన్మాత ఈశ్వరి దేవిని ఆలయాన్ని కూడా దర్శించుకొని గ్రామదేవత కనుమ పోలేరమ్మ ఆలయాన్ని బ్రహ్మంగారి నివాస గృహం దర్శించుకొని బ్రహ్మ సాగర్ తిలకించారు స్థానిక ఐదు రోడ్ల కూడలి నందు ట్రాఫిక్ సమస్యఎలాంటి అవాంఛనీయ సంఘటనలు జరగకుండా స్థానిక ఇన్స్పెక్టర శివప్రసాద్ వారి సిబ్బందితో ప్రత్యేకంగా బందోబస్తుని కల్పించారు.

నూతన ఆంగ్ల సంవత్సరం శుభాకాంక్షలు

విశాలాంధ్ర- బ్రహ్మంగారి మఠం : నూతన ఆంగ్ల సంవత్సర వేడుకలను బ్రహ్మంగారిమఠం తాహశీల్దార్ కార్తీక్ జిల్లా కలెక్టర్ తన కార్యాలయంలో జరిగిన నూతన ఆంగ్ల సంవత్సర వేడుకలలో భాగంగా జిల్లా కలెక్టర్ శ్రీధర్ చెరుకూరి పూలమాలతో శాలవలతో సత్కరించి బొకేను అందజేశారు. ఈనెల 2వ తేదీ నుండి 9 వరకు జరగబోయే రెవెన్యూ గ్రామసభలు విజయవంతం చేయాలని ప్రతి గ్రామంలో ప్రతి గ్రామ పంచాయతీ భూ సమస్యలు లేకుండా పరిశీలించే విధంగా చూడాలని తెలిపారు. అదేవిధంగా బద్వేల్ రెవిన్యూ డివిజన్ అధికారి, చంద్రమోహన్ నూతన ఆంగ్ల సంవత్సర శుభాకాంక్షలు తెలియజేసి నేటి నుండి జరగబోయే రెవెన్యూ గ్రామసభ విజయవంతంగా చేయాలని అధికారులు కలిసి రైతులకు ప్రజలకు సమస్యలను పరిష్కరించే విధంగా చూడాలని వారికి సూచించారు ఈ కార్యక్రమంలో, రెవెన్యూ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలిపిన పలువురు అధికారులు

విశాలాంధ్ర-కడప : 2026 నూతన సంవత్సర వేడుకల్లో భాగంగా గురువారం కడప జిల్లా ఇంఛార్జి జేసీ మరియు డిఆర్వో విశ్వేశ్వర నాయుడుని కలిసి.. పుష్ప గుచ్చాలు అందజేసి నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలియజేసిన డిప్యూటీ కలెక్టర్ రిమ్స్ హాస్పిటల్ అడ్మినిస్ట్రేటర్ రంగస్వామి,పలువురు అధికారులు, ప్రజా ప్రతినిధులు పాల్గొన్నారు.

సమగ్ర అభివృద్ధి సామాజిక న్యాయం సాధనే లక్ష్యంగా పోరాటాలు

గాలి చంద్ర, సిపిఐ జిల్లా కార్యదర్శి

విశాలాంధ్ర-కడప రూరల్ : సమగ్రాభివృద్ధి సామాజిక న్యాయం సాధనే లక్ష్యంగా 2026 సంవత్సరంలో ఆర్థిక రాజకీయ సామాజిక పోరాటాలకు సిద్ధం కావాలని గురువారం స్థానిక సిపిఐ కార్యాలయంలో జరిగిన నూతన సంవత్సర వేడుకల్లో ఆ పార్టీ జిల్లా కార్యదర్శి గాలి చంద్ర పిలుపునిచ్చారు. ఈ సందరరేగా ఆయన మాట్లాడుతూ పాలక ప్రభుత్వాలు ప్రజలు ప్రజా సమస్యలు పూర్తిగా పక్కకు నెట్టి సంస్కరణల పేరుతో కోతలు వాతలు ప్రజలకు, ఆదాయం అధికార పార్టీ నేతలకు అన్న రీతిలో పాలిస్తున్నాయన్నారు. సంపద సృష్టి పేరుతో ప్రభుత్వ రంగ సంస్థలను పూర్తిగా ప్రైవేటు పరం చేసి కార్పొరేట్ కంపెనీల ఆదాయం రెట్టింపు చేయడమే లక్ష్యంగా కృషి చేస్తున్నాయన్నారు. ఉన్నవాడికి లేనివాడికి అంతరాన్ని సృష్టిస్తూ సంపద కొంతమంది వ్యక్తుల చేతుల్లో కేంద్రీకృతం చేస్తున్నారని వారు ఆవేదన వ్యక్తం చేశారు. అభివృద్ధి వీరికేంద్రీకరణ, సామాజిక సమానత్వానికి సమాధి చేస్తున్నారన్నారు. విద్యార్థి యువజన శ్రామిక మహిళ దళిత గిరిజన మైనారిటీల హక్కుల కోసం పారిశ్రామిక అభివృద్ధి వ్యవసాయ అభివృద్ధి సంక్షేమం కోసం సమరశీల పోరాటాల లక్ష్యంగా 2026 సంవత్సరం పొడవునా పోరాటాలకు సిద్ధం కావాలని వారు పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో సిపిఐ జిల్లా కార్యవర్గ సభ్యులు ఎల్.నాగ సుబ్బారెడ్డి, ఎన్.వెంకట శివ, ఎంవి సుబ్బారెడ్డి, జి.వేణుగోపాల్, ఎన్.విజయలక్ష్మి, కేసీబాదుల్లా, జి.మద్దిలేటి, కే.మునయ్య, భాగ్యలక్ష్మి, నాగార్జున రెడ్డి, నాగరాజు, నరసింహులు తదితరులున్నారు.

దేవాలయాల్లో హుండీలే టార్గెట్

వరుస చోరీలతో హడలెత్తిస్తున్న వైనం

విశాలాంధ్ర-గాలివీడు: మండలంలోని దేవాలయాల్లో హుండీలను లక్ష్యంగా చేసుకుని గుర్తు తెలియని వ్యక్తులు వరుసగా చోరీలకు పాల్పడు తుండటంతో గ్రామస్తులు బెంబేలెత్తిపోతున్నారు.ఒకటి మరువకముందే మరో ఘటన చోటుచేసుకోవడం తీవ్ర ఆందోళనకు గురిచేస్తోంది.మండలంలోని పేరంపల్లి గ్రామ పరిధి పెడకంటి కొత్తపల్లిలో ఉన్న శ్రీ వెంకటేశ్వర స్వామి ఆలయంలో బుధవారం రాత్రి గుర్తు తెలియని వ్యక్తులు చోరీకి పాల్పడ్డారు. ఆలయంలోని హుండీని బద్దలు కొట్టి అందులో ఉన్న నగదు మొత్తాన్ని అపహరించి పరారయ్యారు.అనంతరం బద్దలైన హుండీని ఆలయానికి సమీపంలో ఉన్న పంట పొలంలో పడేసి వెళ్లినట్లు గ్రామస్తులు గుర్తించారు. భక్తులు కానుకల రూపంలో వేసిన నగదు మొత్తం రూ.10 వేలకుపైగా ఉంటుందని ఆలయ నిర్వాహకులు తెలిపారు.ఇదిలా ఉండగా, మంగళవారం రాత్రి నూలివీడు పంచాయతీ పరిధిలోని బొడిసానివారిపల్లెలో ఉన్న రామాలయంలోనూ ఇదే తరహా చోరీ జరిగింది.రామాలయంలోని హుండీని బద్దలు కొట్టి నగదును దోచుకెళ్లిన ఘటన మరువకముందే, మరుసటి రోజే మరో ఆలయంలో చోరీ జరగడం గ్రామ ప్రజల్లో భయాందోళనలను పెంచుతోంది. మంగళవారం వైకుంఠ ఏకాదశి పర్వదినం సందరరేగా దేవాలయాల్లో హుండీలు భక్తుల కానుకలతో నిండిపోయి ఉంటాయన్న అంచనాలతోనే ఈ చోరీలు జరిగి ఉండవచ్చని గ్రామస్తులు అనుమానం వ్యక్తం చేస్తున్నారు.వరుసగా జరుగుతున్న ఈ ఘటనలతో పోలీసులకు కంటిమీద కునుకు లేకుండా చేస్తోంది.దేవాలయాల్లో భద్రతా చర్యలు కట్టుదిట్టం చేయాలని, నిందితులను త్వరగా గుర్తించి కఠిన చర్యలు తీసుకోవాలని గ్రామస్తులు పోలీసులను కోరుతున్నారు.

ఎమ్మెల్యే నల్లారి కిషోర్ కుమార్ రెడ్డికి

నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలిపిన పీలేరు ఆర్.డి.ఓ శ్రీనివాస్

విశాలాంధ్ర - పీలేరు : టీడీపీ జాతీయ ప్రధాన కార్యదర్శి పీలేరు నియోజకవర్గ శాసనసభ్యులు నల్లారి కిషోర్ కుమార్ రెడ్డికి పీలేరు ఆర్.డి.ఓ శ్రీనివాస్ నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలిపారు. పీలేరు మండలం పీలేరు పట్టణంలో రెవెన్యూ డివిజన్ నూతన కార్యాలయాన్ని ప్రభుత్వం ఇటీవల ఏర్పాటు చేసింది. ఆర్.డి.ఓగా శ్రీనివాస్ భాధ్యతలు స్వీకరించారు. నూతన సంవత్సరం ను పురస్కరించుకుని ఆర్.డి.ఓ శ్రీనివాస్ పీలేరు నియోజకవర్గ శాసనసభ్యులు నల్లారి కిషోర్ కుమార్ రెడ్డిని నగిరిపల్లి గ్రామంలో గురువారం మర్యాదపూర్వకంగా కలిసి పుష్పగుచ్చం అందించి నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలిపారు. ఆర్.డి.ఓ వెంట తహసీల్దార్ శివ కుమార్ ఉన్నారు.

అతికారి కృష్ణకు ఘన సత్కారం

విశాలాంధ్ర-సిద్ధవటం : మండల కేంద్రమైన సిద్ధవటం ఆకుల వీధి తన నివాసంలో గురువారం రాత్రి రాజంపేట పార్లమెంట్ సమన్వయ అతికారికృష్ణకు ఘనంగా సత్కరించి నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలిపారు. ఈ సందర్భంగా పార్లమెంట్ సమన్వయ కర్త అతికారి కృష్ణ మాట్లాడుతూ నియోజకవర్గ స్థాయిలో ఉన్న కూటమి నేతలు నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలపడం సంతోషకరమని రాబోయే స్థానిక సంస్థల ఎన్నికల్లో కూటమి విజయానికి ప్రతి ఒక్కరూ కలిసికట్టుగా కృషి చేయాలని కార్యకర్తలకు తెలిపారు మార్కెట్ కమిటీ చైర్ పర్సన్ ప్రతినిధి దేరంగుల శ్రీకాంత్ మాట్లాడుతూ ప్రతి కార్యకర్తకు నియోజకవర్గ స్థాయిలో అందుబాటులో ఉంటూ సమస్యలు పరిష్కారం చేస్తున్నారని ఆయన రాజకీయ ప్రయాణం వెంటే మేమంతా కొనసాగుతామని రాబోయే స్థానిక సంస్థల ఎన్నికల్లో రాజంపేట పార్లమెంట్ సమన్వయకర్త అతికారి కృష్ణ ఆధ్వర్యంలో కూటమి విజయానికి కృషి చేస్తామన్నారు ఈ కార్యక్రమంలో వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్ పర్సన్ ప్రతినిధి దేరంగుల శ్రీకాంత్ టిడిపి మండల అధ్యక్షులు రాజశేఖర్, ఒంటిమిట్ట సింగిల్ విండో అధ్యక్షులు జయకృష్ణ పార్లమెంటు ఉపాధ్యక్షులు పుత్త రామచంద్రయ్య, సిద్దవటం సర్పంచ్ నిధి బి ఓబులయ్య, మాజీ మండల కో ఆప్షన్ మెంబర్ ఖాదర్ భాష, టిడిపి పార్లమెంట్ వాణిజ్య అధికార ప్రతినిధి ఎన్నారై చంద్ర, మాజీ సింగిల్ విండో అధ్యక్షులు సుధా మురళి, పిచ్చయ్య, పోలిశెట్టి శ్రీనివాసులు, పసుపులేటి గంగయ్య, విజయ్, షేక్ మహబూబ్ బాషా పసుపులేటి కళ్యాణ్ తదితర కార్యకర్తలు పెద్ద ఎత్తున పాల్గొని ఘనంగా సత్కరించారు.

అపూస్ దైనందిని, డైరీ ఆవిష్కరణ

హాజరైన విద్యాశాఖ అధికారులు

విశాలాంధ్ర-గాలివీడు:ఆంధ్రప్రదేశ్ ఉపాధ్యాయ సంఘం (అపూస్) ఆధ్వర్యంలో రూపొందించిన దైనందిని,డైరీని గాలివీడు మండల విద్యాశాఖాధికారులు పిల్లి నాగరాజు,శ్రీనివాసులు గురువారం ఆవిష్కరించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ, ఉపాధ్యాయుల వృత్తి అభివృద్ధితో పాటు దైనందిన విధుల నిర్వహణకు ఇలాంటి దైనందినులు ఎంతో ఉపయోగకరంగా ఉంటాయని పేర్కొన్నారు.అపూస్ నాయకులు మాట్లాడుతూ, ఉపాధ్యాయుల రోజువారీ కార్యకలాపాల నిర్వహణను సులభతరం చేసే విధంగా ఈ డైరీ రూపొందించబడిందని తెలిపారు. భవిష్యత్తులో కూడా ఉపాధ్యాయులకు ఉపయోగపడే కార్యక్రమాలను అపూస్ ఆధ్వర్యంలో కొనసాగిస్తామని వెల్లడించారు. ఈ కార్యక్రమంలో అపూస్ గాలివీడు మండల అధ్యక్షుడు ఎం. రెడ్డయ్య రాజు,మండల ప్రధాన కార్యదర్శి బుక్కపట్నం రవీంద్రబాబు,అపూస్ జిల్లా కార్యదర్శి డి. రామేశ్వర, మండల గౌరవాధ్యక్షులు విజయభాస్కర్ రెడ్డి,మండల కోశాధికారి కె. రెడ్డయ్య, మండల మహిళా కార్యదర్శి కె. నాగలక్ష్మి, ఉపాధ్యాయులు మండ్ల శ్రీనివాసులు, సరేంద్ర నాయక్, గుజ్జల శ్రీనివాసులు, కవిత,ఎంఆర్సీ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

ఏఎంసీ చైర్మన్ పురం రామమూర్తికి

శుభాకాంక్షలు తెలిపిన టిడిపి యూత్

విశాలాంధ్ర - పీలేరు: ఆంగ్ల నూతన సంవత్సరాన్ని పురస్కరించుకొని పీలేరు మార్కెట్ కమిటీ చైర్మన్ పురం రామమూర్తి కి స్థానిక మార్కెట్ కార్యాలయంలో పీలేరు పట్టణం బండ్ల వంక యూత్, ఏఎంసీ డైరెక్టర్లు దుశ్యాలువా కప్పి, పుష్పగుచ్చం అందజేసి ఘనంగా సన్మానించి నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలియజేశారు శుభాకాంక్షలు తెలిపిన వారిలో ఏఎంసి డైరెక్టర్ కలప రవి,టిడిపి కార్యకర్తలు యువ నాయకులు, ఖాదర్, ఆర్ఎస్ మహేష్ (చిన్న), సురేష్ నాయక్, బాబ్జాన్, మల్లి, సందీప్, జనసేన నరేష్, నరేష్, హరి, బాబి, నాగేంద్ర, సాయి నాయక్,రెడ్డి హరీష్, అబ్బాస్, అంజి, షఫీ, వెంకీ,తదితర బండ్ల వంక నాయకులు పాల్గొనడం జరిగింది.

సంజీవ్ గాంధీనాయుడును పరామర్శించిన టిడిపి నాయకులు

విశాలాంధ్ర - రైల్వేకోడూరు : నియోజకవర్గం పుల్లంపేట మండలం లోని బావికాడపల్లి గ్రామపంచాయితీలో పచ్చవారిపల్లికి చెందిన తెలుగుదేశంపార్టీ సీనియర్ నాయకులు సంజీవ్ గాంధీనాయుడుకి ఆరోగ్యం బాగా లేక తిరుపతి కార్పోరేట్ ఆసుపత్రిలో కిడ్ని ఆపరేషన్ చేయించుకుని వచ్చి నివాసం వద్ద విశ్రాంతి తీసుకుంటున్న విషయం తెలుసుకున్న పుల్లంపేట మండల తెలుగుదేశంపార్టీ అధ్యక్షులు కాపెర్ల చంద్రశేఖర్ నాయుడు, చవన అంజినాయుడు, కుర్రపాటి నారాయణనాయుడు, రాజా,లక్ష్మినారాయణ, అంజిరెడ్డి,ఒలేటి వెంకటేష్, అక్కయ్య,శివానందరెడ్డి, రామచంద్రా రెడ్డి తదితరులు గురువారం సంజీవ్ గాంధీనాయుడు ను పరామర్శించారు.ఈ సందరరేగా వారు మాట్లాడుతూ మీకు మేము అండగా ఉంటాం అధైర్యపడవద్దు అని భరోసా ఇచ్చారు.త్వరగా కోలుకుని తెలుగుదేశం పార్టీకి మరిన్ని సేవలు అందించాలని కోరారు.

ఘనంగా శివరామకృష్ణ ప్రసాద్ పదవీ విరమణ వేడుక

విశాలాంధ్ర-బ్రహ్మంగారిమఠం : బ్రహ్మంగారి మఠం మండల స్థానిక (తెలుగు గంగ కాలనీ) బస్వాపురం గ్రామస్తుడు నెరియనూరి శివరామకృష్ణ ప్రసాద్ (గోమూత్ర స్వామి) డిసెంబర్ 31న పదవీ విరమణ చేపట్టారు. ఈయన మొట్టమొదటగా బ్రహ్మంగారి మఠం తెలుగు గంగ డిపార్ట్మెంట్ నందు 1995 ఆగస్టు 18 వ తారీకు ఆంధ్రప్రదేశ్ భారీ నీటి పారుదల శాఖ ఆఫీస్ సబార్డినేట్/రికార్డు అసిస్టెంట్ జాయిన్ అయ్యారు. ఆ తర్వాత పోరుమామిళ్ల బద్వేల్, కడప డివిజన్లలో విధులు నిర్వహించి చివరగా పోరుమామిళ్ల ఎన్టీఆర్ తెలుగు గంగ ప్రాజెక్ట్ సబ్ డివిజన్ నందు 31. 12. 2025న పదవి విరమణ పొందారు. కుటుంబ సభ్యులు తోటి ఉద్యోగులు స్నేహితులు బంధువులు శ్రేయోభిలాషులు పదవీ విరమణ కార్యక్రమానికి హాజరై ఘనంగా సన్మానం చేయడం జరిగింది.

చమ్మర్తిని ఘనంగా సత్కరించిన కుప్పాల

విశాలాంధ్ర-సిద్ధవటం : రాజంపేట నియోజకవర్గ టిడిపి ఇంచార్జ్ చమర్తి జగన్మోహన్ రాజును గురువారం రాజంపేట టిడిపి కార్యాలయంలో రాష్ట్ర పంచాయతీరాజ్ ఛాంబర్ ఆర్గనైజింగ్ సెక్రటరీ కుప్పాల వెంకటసుబ్బయ్య ఘనంగా సత్కరించారు ఈ సందర్భంగా ఆయన మండలంలోని పాలకొండ రాయుని పల్లె తన నివాసంలో పత్రికా విలేకరులతో మాట్లాడుతూ రాజంపేట నియోజకవర్గ టిడిపి ఇన్చార్జ్ చమర్తి జగన్మోహన్ రాజు ఆధ్వర్యంలో కూటమి పార్టీ కోసం నిరంతరం కృషి చేస్తామని నూతన సంవత్సర వేడుకల్లో ఆయనకు ఘనంగా సత్కరించామని తెలిపారు ఈ కార్యక్రమంలో కూటమినేతల పాల్గొన్నారు.

పోలీసు అధికారులకు

తుంగా శుభాకాంక్షలు

డైరీలు, క్యాలెండర్లు అందించిన వెంకట్రామ్

విశాలాంధ్ర- ఎర్రగుంట్ల : స్థానిక పురపాలిక 5వ వార్డు కౌన్సిలర్, ప్రముఖ రైల్వే కాంట్రాక్టర్ తుంగా వెంకట్రామిరెడ్డి గురువారం ఎర్రగుంట్ల సీఐ విశ్వనాథరెడ్డి, ఎస్ఐ నాగ మురళి లను కలుసుకొని నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలియజేశారు. ఈ సందరమేగా తుంగా వారికి 2026 డైరీ, క్యాలెండర్లు అందజేశారు. తుంగా వెంట 6వ వార్డు కౌన్సిలర్ నాగిరెడ్డి కూడా ఉన్నారు.

నగిరిపల్లిలో జన సముద్రం

వేడుకలకు పోటెత్తిన నల్లారి అభిమానులు

విశాలాంధ్ర - పీలేరు : 2026 నూతన సంవత్సరం సందర్భంగా కలికిరి మండలం నగిరిపల్లి పట్టణం జనసంద్రంతో ఉప్పొంగింది. పీలేరు నియోజకవర్గ ఎమ్మెల్యే నల్లారి కిషోర్ కుమార్ రెడ్డి కార్యాలయం వద్ద నిర్వహించిన నూతన సంవత్సరం వేడుకలు జన జాతరను తలపించాయి. ఉదయం 6 గంటల నుంచే ప్రారంభమైన అభిమానుల రాక సాయంత్రం వరకూ ఏమాత్రం తగ్గకుండా కొనసాగి అందరినీ ఆశ్చర్యానికి గురి చేసింది. పీలేరు నుంచి నగిరిపల్లికి వేలాదిగా తరలివచ్చిన కూటమి శ్రేణులు పీలేరు మండలం దొడ్డిపల్లి గ్రామానికి చెందిన టీడీపీ ఇంచార్జ్, ప్రముఖ నాయకుడు నారే సతీష్ కుమార్ రెడ్డి ఆధ్వర్యంలో పీలేరు పట్టణం కోటపల్లి క్రాస్ నుంచి నగిరిపల్లి వరకు భారీ వాహన ర్యాలీ నిర్వహించారు. వేలాది వాహనాలతో కూటమి నాయకులు, కార్యకర్తలు, మహిళలు, అనుబంధ సంఘాల ప్రతినిధులు, నల్లారి అభిమానులు తరలివెళ్లడంతో నగిరిపల్లి పట్టణం కిటకిటలాడింది.

తహశీల్దార్ కార్యాలయంలో

నూతన సంవత్సర వేడుకలు

విశాలాంధ్ర - పీలేరు : నూతన ఆంగ్ల సంవత్సరాన్ని పురస్కరించుకుని పీలేరు తహశీల్దార్ కార్యాలయంలో తహశీల్దార్ శివకుమార్ ఆధ్వర్యంలో రెవెన్యూ సిబ్బంది నూతన సంవత్సర వేడుకలను నిర్వహించి ఒకరికొకరు శుభాకాంక్షలు తెలియజేసుకున్నారు. ఈ సందర్భంగా డిటి ప్రసాద్, మండల రెవెన్యూ ఇన్స్పెక్టర్ మురుగయ్య,పీలేరు రెవెన్యూ డివిజన్ సర్వేయర్స్ అధ్యక్షుడు రమేష్ బాబు, పీలేరు వీఆర్వోల సంఘం అధ్యక్షుడు హేమంత్ నాయక్ ఆధ్వర్యంలో సర్వేయర్లు,వీఆర్వోలు రెవెన్యూ సిబ్బంది తాసిల్దార్ శివకుమార్‌ను దుశ్యాలువ కప్పి సన్మానించి ఆక్సిజన్ మొక్కలను అందజేసి నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలిపారు. ఈ సందర్భంగా తహసిల్దార్ అందరికీ కేకు పంచిపెట్టి నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలియజేసిన అనంతరం మాట్లాడుతూ వివిధ రకాల భూ సమస్యలపై రెవిన్యూ కార్యాలయానికి రైతులు ప్రజలను ఆఫీసులో చుట్టూ తిప్పుకోకుండా అర్జీలను ఎప్పటికప్పుడు సత్వరంగా పరిష్కార దిశగా పని చేస్తూ ప్రజలకు అందుబాటులో ఉండి నూతన ఉత్సాహంతో మెరుగైన సేవలు అందించాలని ఆదేశించారు. అనంతరం ఎంపీడీవో శివశంకర్, పీలేరు గ్రామ పంచాయతీ ఈవో బ్రహ్మానందం రెడ్డిలను కలిసి దుష్యాలువలు కప్పి సన్మానించి నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో సిఎస్డిటి విజయ్ కుమార్ రెడ్డి, మండల సర్వేయర్ రెడ్డి శేఖర, ఏఎస్ఓ రెడ్డప్ప నాయుడు, సీనియర్ అసిస్టెంట్ వెంకటేశ్వర్లు, జూనియర్ అసిస్టెంట్ రేష్మ, సర్వేయర్లు బాలకృష్ణ, మహేష్, రవి, కిరణ్ కుమార్, అన్నపూర్ణ, అల్పియా, దేవి అమృత, వీఆర్వోలు సిద్దు, సుధాకర, రెడ్డి శేఖర, ప్రసాద్ బాబు, సిద్దయ్య, అజయ్, ఇమ్రాన్, కళ్యాణి, కవిత, శ్రీనివాసులు, వెంకటేశ్వర, రమణయ్య టైపిస్ట్ అర్షద్ భాష,సిబ్బంది శిరీష, ఆలీ, బావాజి , విష్ణు వీఆర్ఏల సంఘం అధ్యక్షుడు రత్నయ్య, రవి రెవిన్యూ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

మదనపల్లిని జిల్లాగా ప్రకటించాలి.సిపిఐ డిమాండ్

అన్నమయ్య జిల్లా కలెక్టర్‌కు వినతి పత్రం అందజేత

విశాలాంధ్ర-మదనపల్లి:మదనపల్లి జిల్లాగా ప్రకటించాలని అన్నమయ్య జిల్లా కలెక్టర్ ను కలిసి వినతి పత్రం అందజేసిన సిపిఐ నాయకులు. ఈ సందర్భంగా సిపిఐ నాయకులు కృష్ణప్ప,సాంబ శివ, మురళి మాట్లాడుతూ ఎన్నికల సందర్భంగా మదనపల్లి ప్రజల ఆకాంక్ష మదనపల్లి జిల్లా అని, మదనపల్లిని జిల్లాగా చేస్తామని హామీ ఇచ్చిన రాష్ట్ర ముఖ్యమంత్రి,నేడు మాట తప్పుతున్నారని అన్నారు. ఎంతో చారిత్రక నేపథ్యం కలిగిన మదనపల్లిని జిల్లాగా ప్రకటించకపోగా,గత ప్రభుత్వ హయాంలో ఏర్పాటు చేసిన అన్నమయ్య జిల్లాను కొనసాగిస్తూ, జిల్లా కేంద్రంగా మదనపలను మార్చారన్నారు. భవిష్యత్తులో మదనపల్లి జిల్లా కేంద్రం ఉంటుందో ఊడుతుందో తెలియని అయోమయం పరిస్థితిలో ప్రజలు ఉన్నారన్నారు. పాలకుల రాజకీయ ప్రయోజనాల కోసం మదనపల్లి 1920 సంవత్సరం నుండి నేటి వరకు దగా పడుతూనే ఉందని అన్నారు. రేపు ప్రభుత్వం మారితే మదనపల్లి జిల్లా కేంద్రంగా ఉంటాదని గ్యారెంటీ కూడా లేదన్నారు.రాష్ట్ర ప్రభుత్వం అటు అన్నమయ్య చరిత్రను,ఇటు మదనపల్లి చరిత్రను రెండింటిని అవమానిస్తూ రెండు ప్రాంతాలకు సమన్యాయం చేస్తుందన్నారు. మదనపల్లి ప్రజల ఆకాంక్ష మదనపల్లి జిల్లా అని ఇప్పటికైనా రాష్ట్ర ప్రభుత్వం పునరాలోచన చేయాలని,మదనపల్లిని జిల్లా కేంద్రంగా మదనపల్లి పేరుతో జిల్లాను ప్రకటించాలని డిమాండ్ చేశారు. ప్రభుత్వం పునరాలోచన చేసి మదనపల్లి జిల్లాగా ప్రకటించకపోతే ఈ ప్రాంతంలో ప్రజాపోరాటం ప్రారంభిస్తామని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో సిపిఐ నాయకులు, అంజి,వెంకటరమణ, గజపతి తదితరులు పాల్గొన్నారు.

ఎక్స్ హ్యాకథాన్-2025లో ప్రతిభ చూపిన మిట్స్ విద్యార్థులు

విశాలాంధ్ర -మదనపల్లి: మిట్స్ యూని వర్సిటీ విద్యార్థులు చెన్నై కి చెందిన జెనోవెక్స్ టెక్నాలజీస్ నిర్వహించిన ప్రతిష్ఠాత్మక ఎక్స్ హ్యాకథాన్-2025 కార్యక్రమంలో పాల్గొని ప్రతిభ చూపారని ప్రిన్సిపాల్ డాక్టర్ పి.రామనాథన్ తెలిపారు. ఈ కార్యక్రమంలో యూనివర్సిటీలో ఇంజనీరింగ్ సి.ఎస్.ఈ తృతీయ సంవత్సరం చదువుతున్న మోహన్ కృష్ణ వర్ధన్ కుమార్, శణ్ముఖ సాయి, మోహిత్‌లు, విష్ణువర్ధన్ సి.ఎస్.ఈ (నెట్‌వర్క్స్)తో కూడిన బృందం తమ వినూత్న ఆలోచనలు, సాంకేతిక నైపుణ్యం, సమన్వయంతో పోటీలో అదుతేమైన ప్రతిభను ప్రదర్శించి ద్వితీయ బహుమతి గా రూ.10,000 నగదు అందుకున్నారు. కార్యక్రమంలో ప్రతిభ చూపిన విద్యార్థులను యూని వర్సిటీ ఫౌండర్ అండ్ ఛాన్సలర్ డాక్టర్ యెన్.విజయ భాస్కర్ చౌదరి, ఛాన్సలర్ యెన్.ద్వారకానాథ్, ఎగ్జిక్యూటివ్ డైరెక్టర్ కీర్తి నాదెళ్ళ, విభాగాధిపతి డాక్టర్ ఎస్.పద్మ,అధ్యాపకులు అభినందనలు తెలియజేశారు.

చైతన్య స్వచ్ఛంద సేవా సంస్థకు టీవీ, వాటర్ డిస్పెన్సర్, వాటర్ డ్రమ్ వితరణ



విశాలాంధ్ర-మదనపల్లి: చైతన్య స్వచ్ఛంద సేవా సంస్థ ఆధ్వర్యంలో నడపబడుతున్న ఆనంద వృద్ధాశ్రమానికి అలాగే వసతి గృహానికి ఈక్విటాస్ స్మాల్ ఫైనాన్స్ బ్యాంక్ లిమిటెడ్ వారు ఉపయోగకరమైన 1000 లీటర్ల నీటి డ్రమ్మును, టీవీ, ఒక వాటర్ డిస్పెన్సర్ను, అందించారు. ఈ కార్యక్రమానికి సంస్థ మేనేజింగ్ డైరెక్టర్ ఎ. కృష్ణచరణ్ అధ్యక్షతన సంస్థకు ఈక్విటస్ సంస్థ మేనేజర్ అయినటువంటి సురేష్‌కి సంస్థతో ఉన్న అనుబంధాన్ని, ఆయన పూర్వం చేసినటువంటి సేవలను గుర్తు చేసుకుంటూ కృతజ్ఞతలు తెలియజేశారు.ఈ కార్యక్రమంలో సంస్థ ఫౌండర్ ఎమ్. పి.ఆనందన్, ముత్తు ఆంగ్ల మాధ్యమ పాఠశాల ఉపాధ్యాయినీ ఉపాధ్యాయులు, చైతన్య స్వచ్ఛంద సేవా సంస్థ చిన్నారులు పాల్గొన్నారు.

సేవా కార్యక్రమాలను విస్తృతంగా చేద్దాం



విశాలాంధ్ర-వాల్మీకిపురం: కొత్త ఏడాది ప్రారంభం నుంచి సమాజంలో సేవా కార్యక్రమాలను విస్తృతం చేద్దామని తాలూకా విశ్రాంత ఉద్యోగుల సంఘం అధ్యక్షుడు సిద్దారెడ్డి అన్నారు. గురువారం స్థానిక విశ్రాంత ఉద్యోగుల సంఘం సమావేశ భవనంలో విశ్రాంత ఉద్యోగుల సమావేశాన్ని నిర్వ హించారు. ఈ సమావేశాన్ని ఉద్దేశించి శంకర్ మాట్లాడుతూ కొత్త ఏడాదిలో పింఛనర్ల సమస్యల పరిష్కారం కోసం అందరం కలిసికట్టుగా పనిచేద్దామన్నారు. విశ్రాంత ఉద్యోగుల డిమాండ్లు, సమస్యలను ప్రభుత్వం దృష్టికి తీసుకెళ్తామన్నారు. సంఘానికి సొంత భవనం సమకూరేలా చర్యలు చేపడుతామన్నారు. అంతకు మునుపు స్థానిక ఎస్టీవో నరేష్కు 30 మంది విశ్రాంత ఉద్యోగులు మూకుమ్మడిగా వెళ్లి జీవన ప్రమాణ ప్రతాలను అందజేశారు ఈ కార్యక్రమంలో సంఘం నాయకులు శంకరయ్య, బీవీ.రమణ, మస్తాన్వలి, నారాయణ, సారధి, శ్రీరాములు, నాగరాజు, రెడ్డెప్ప, తాలూకా విశ్రాంత ఉద్యోగులు తదితరులు పాల్గొన్నారు.

65 మంది రక్తదానం



విశాలాంధ్ర-మదనపల్లి: ఆంగ్ల సంవత్సరాది సందర్భనవరి ఒకటవ తేదీన "వెల్ విషర్స్" అండ్"ఫ్రెండ్స్ టూ సపోర్ట్" సంస్థల ఆధ్వర్యంలో మదనపల్లె ప్రభుత్వ బ్లడ్ బ్యాంకులో నిర్వహించిన రక్తదాన శిబిరంలో 65 మంది రక్తదానం చేశారు. ఈ సారి క్యాంప్‌లో కొత్త వాళ్ళు ఎక్కువ మంది రక్తదానం చేయడం హర్షించదగ్గ విషయం. విజయ్ భాస్కర్, హేమంత్, భాను ప్రకాష్, రామకృష్ణ, హరిబాబు,అస్రర్, ఇలా కొంతమంది వారి మిత్రులని ప్రేరేపించి రక్తదానం చేయించారు. ప్రతి ఒక రక్తదాత కి ఒక తిరుపతి లడ్డు కానుకగా అందజేశాం. దీని కోసం ఎక్కువ సంఖ్యలో లడ్డులు శంకర్ ప్రసాద్ సేకరించారు. వాలంటీర్ లు (వంశీ, రెడ్డి శేషు, భాను, లక్ష్మీపతి, అరుణ్ తదితరులు) పాల్గొన్నారు.

ఘనంగా ఆంగ్ల సంవత్సర వేడుకలు

విశాలాంధ్ర-వాల్మీకిపురం:పట్టణ శివారు ప్రాంతంలోని వీరభద్రగిరి సమీపంలో వెలసిన శ్రీ షిర్డిసాయినాథుడి ఆలయంలో గురువారం ఘనంగా ఆంగ్ల సంవత్సర వేడుకలను నిర్వహించారు ఈ సందర్భంగా సాయినాథుడికి ఉదయం, మధ్యాహ్నం, రాత్రి సమయాల్లో అర్చకులు ప్రత్యేక హారతులు ఇచ్చారు ఆలయప్రాంగణంలోని గార్డెన్లో విదేశీ పుష్పాలంకరణ ప్రదర్శన ఏర్పాటు చేశారు. ప్రత్యేక సాంస్కృతిక కార్యక్రమాలతో పాటు భజనలు ఏర్పాటు చేశారు. కార్యక్రమాలతో పాటు సాయినాథుడిని దర్శించుకునేందుకు పెద్ద ఎత్తున భక్తులు హాజరై ప్రత్యేకపు "జలు నిర్వహించారు. అలాగే తితిదే ఆధ్వర్యంలోని స్థానిక పట్టాభిరామాలయంలో సైతం' భక్తులు పోటెత్తారు. ఆంగ్ల సంవత్సరాధి సందర్భంగా సీతారాములకు ప్రత్యేక అలంకరణలు చేశారు. స్థానిక తెదేపా, వైకాపా, జనసేన, భాజపా నాయకులు కేకులు కోసి పంచిపెట్టుకుని నూతనసంవత్సరం వేడుకలను ఘనంగా నిర్వహించుకున్నారు.

బ్రాహ్మణ కార్పొరేషన్‌ను దేవాదాయ శాఖలో చేర్చండి

విశాలాంధ్ర-వేంపల్లి: బ్రాహ్మణ సంక్షేమం కోసం ఏర్పాటు చేసిన బ్రాహ్మణ సంక్షేమ కార్పొరేషన్ ప్రస్తుతం వున్న బీసీ కార్పొరేషన్ నుండి దేవాదాయ శాఖ పరిధి లోకి తేవాలని కడప జిల్లా బ్రాహ్మణ సంఘం అధ్యక్షులు పీవీయెస్ వి ప్రసాదరావు ఒక ప్రకటన లో కోరారు. 2014లో బ్రాహ్మణ కార్పొరేషన్ ఏర్పాటు చేసినప్పుడు దేవాదాయ శాఖ పరిధి లో ఉండినదని 2019వరకు కార్పొరేషన్ పథకాలు ఇబ్బంది లేకుండ జరిగాయని అన్నారు. ఆ సమయంలో లక్ష మందికి పైగా బ్రాహ్మణ లు లబ్ధి పొందారని గుర్తు చేశారు. అయితే ఆ తర్వాత ప్రభుత్వం మారినప్పుడు దేవాదాయ శాఖ నుండి బీసీ కార్పొరేషన్ లో కలిపినారని అప్పటి నుండి బ్రాహ్మణ సంక్షేమం మందకొడి అయ్యిందని ఆవేదన వ్యక్తం చేశారు. కార్పొరేషన్ ఏర్పాటు చేసిన చంద్రబాబు నేడు తిరిగి సీఎంగా వున్నారు కాబట్టి తిరిగి దేవాదాయ శాఖ పరిధి లోకి తెచ్చే ప్రయత్నం చేయాలని అది ఇప్పటి కార్పొరేషన్ నాయకులు పై ఉందని అన్నారు. బీసీ కార్పొరేషన్ నుండీ బయటకు తీసుకొని రాకపోతే బ్రాహ్మణ లకు ఎటువంటి మేలు జరగదని అన్నారు. కార్పొరేషన్ పాలకమండలి ఏర్పడి 3నెలలు అవుతున్న ఇంతవరకు ఒక్క పథకం అమలు కాలేదని గుర్తు చేశారు. కనీసం గరుడ పథకం ప్రారంభం చేయాలనీ కోరుతున్న ఎక్కడ ఆగి పోయిందో తెలవడం లేదని అన్నారు. ప్రిన్సిపాల్ సెక్రటరీ కార్యాలయం లో పెండింగ్ పడినట్లు అనుకొంటున్నారని అదే నిజమైతే ఈ సంవత్సర%శీ% కూడా బ్రాహ్మణ లకు ఏ పథకం రాదేమో అని ఆందోళన వ్యక్తం చేశారు. ఆర్థికం గా ఇబ్బందులు పడుతున్న బ్రాహ్మణ కుటుంబాలను ద ృష్టి లో ఉంచుకొని పాలక మండలి సభ్యులు కార్పొరేషన్ పని తీరును మెరుగు పరచాల్సిన బాధ్యత తీసుకోవాలని కార్పొరేషన్ దేవాదాయ శాఖ పరిధి లోకి తెచ్చేటట్లు ప్రభుత్వం దగ్గర కృషి చేయాలని కోరారు.

నూతన సంవత్సర వేడుకల్లో పాల్గొన్న తులసి రెడ్డి



విశాలాంధ్ర-వేంపల్లి: వేంపల్లిలో గురువారం కాంగ్రెస్ నాయకులు నూతన సంవత్సర వేడుకలను ఘనంగా నిర్వహించారు. కడప జిల్లాలోని వివిధ ప్రాంతాల నుంచి కాంగ్రెస్ నాయకులు వేంపల్లికు వచ్చి రాజ్యసభ మాజీ సభ్యులు,కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర ముఖ్య అధికార ప్రతినిధి డాక్టర్ నర్రెడ్డి తులసి రెడ్డికి నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలియజేశారు. ఈ సందర్భంగా తులసి రెడ్డి మాట్లాడుతూ 2025 సంవత్సరం అనేక చేదు జ్ఞాపకాలతో కాలగర్భంలో కలిసిపోయిందన్నారు. కనీసం 2026వ నూతన సంవత్సరంలోనైనా జిల్లాకు రాష్ట్రానికి,దేశానికి మంచి జరగాలని ఆకాంక్షించారు.కడప జిల్లాలో స్టీల్ ప్లాంట్ దుగరాజపట్నంలో ఓడరేవు నిర్మాణం కాలేదన్నారు. ఆరోగ్యశ్రీ అనారోగ్య శ్రీ అయిందని, 6900 కోట్ల రూపాయల ఫీజు రీయింబర్స్మెంట్ స్కాలర్షిప్ బకాయిలు చెల్లించలేదన్నారు.ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ జిల్లా ఉపాధ్యక్షుడు డాక్టర్ సుబ్రమణ్యం, పొద్దుటూరుకి చెందిన కాంగ్రెస్ నాయకులు పూల నజీర్, ప్రముఖ సంఘ సేవకులు సలా ఉద్దీన్, కాంగ్రెస్ సీనియర్ నాయకులు గౌరీ జయరాంరెడ్డి గంగులయ్య అమర్నాథ్ రెడ్డి ఉత్తన్న తోపి రెడ్డి రవీంద్రనాథ్ రెడ్డి, బందారు వెంకటేశు ఐచర్ రమణ, చిన్నకోట్ల నాగరాజు, నామా వినయ్ బుల్లెట్ రాజా తదితరులు పాల్గొన్నారు. టిడిపి నాయకులు షబ్బీర్, వేముల మండల పరిషత్ మాజీ అధ్యక్షులు ఓబయ్య తదితరులు తులసి రెడ్డికి శుభాకాంక్షలు తెలియజేశారు.

ఉల్లిమెల్ల లేక్‌ఫ్రంట్‌లో న్యూఇయర్ సందడి



విశాలాంధ్ర -పులివెందుల: పులివెందుల పట్టణ పరిధిలోని ఉలిమెల్ల లేక్‌ఫ్రంట్‌లో గురువారం న్యూఇయర్ సందడి కనిపించింది. ఈ వేడుకలను పురస్కరించుకుని పరిపాలనాధికారి విశ్వనా థరెడ్డి పర్యవేక్షణలో సాంస్కృతిక కార్యక్రమాలు ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా శ్రీరాజా కళానిలయం ఆధ్వర్యంలో నిర్వహించిన నృత్య ప్రదర్శనలో నా పేరు ఎల్లమ్మ, ఓ పిల్లగా వెంకటేశా, మీసాల పిల్ల, రాను బొంబాయికి మొదలగు పాటలకు చిన్నారులు నృత్యం చేసి ఆకట్టుకున్నారు, ప్రేక్షకులు చిన్నారులను కరతాల ధ్వనులతో ప్రోత్సహించి అభినందించారు, కార్యక్రమంలో సూపర్వైజర్ వరప్రసాద్ రెడ్డి సిబ్బంది పాల్గొన్నారు.

ఎమ్మెల్యే,డీఈఓలను కలిసిన ఫోర్డ్ సంస్థ డైరెక్టర్ జల్లా లలితమ్మ

విశాలాంధ్ర-మదనపల్లె : హైస్కూల్ విద్యార్థుల్లో శాస్త్రపరిశోధనల్లో స్టెమ్ ల్యాబ్ చాలా బాగా ఉపయోగపడుతుందని అన్నమయ్య జిల్లా విద్యాశాఖ అధికారి సుబ్రహ్మణ్యం పేర్కొన్నారు.2026 నూతన ఏడాదిని పురస్కరించుకొని మదనపల్లిలో జిల్లా విద్యాశాఖ కార్యాలయంలో కలుసుకున్నారు.అలాగే పూల మొక్కను అందించి నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలిపారు.ఈ సందర్భంగా డీఈవో స్పందిస్తూ ఫోర్డ్ సంస్థ సేవలను అభినందించారు.బడి బయట పిల్లలను,బాల కార్మికులను గుర్తించి వారిని చదువుకునేలా ప్రోత్సహిస్తూ పంపించడాన్ని గట్టిగా సమర్థించారు.మదనపల్లి ఎమ్మెల్యే శాసన సభ్యులు షాజహాన్ బాషాను కలిసి పూలమొక్కను అందజేసి నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలిపారు.అలాగే కొత్త సంవత్సరం మొదటి రోజు నుంచి అన్నమయ్య జిల్లా కేంద్రంగా మదనపల్లి నుంచి జిల్లా యంత్రాంగం కొలువుదీరి కార్యక్రమాలు ప్రారంభించడం సంతోషంగా ఉందన్నారు. కొత్త ఏడాదిలో మదనపల్లె కేంద్రంగా అన్నమయ్య జిల్లా అభివ ృద్ధి పథంలో అగ్రగామిగా నిలవాలని ఆకాంక్షించారు.

మూడవ ప్రపంచ తెలుగు మహాసభలకు జింకా సుబ్రహ్మణ్యంకు ఆహ్వానం

విశాలాంధ్ర-ప్రొద్దుటూరు: ఈ నెల 3, 4, 5వ తేదీలలో డాక్టర్ గజల్ శ్రీనివాస్ ఆధ్వర్యంలో గుంటూరులో నిర్వహించే మూడవ ప్రపంచ తెలుగు మహాసభలకు కడప జిల్లా రచయితల సంఘం ప్రధాన కార్యదర్శి జింకా సుబ్రహ్మణ్యంకు ఆహ్వానం అందినట్లు ఆయన తెలిపారు. గుంటూరులో శ్రీ సత్య సాయి స్పిరిచుయల్ సిటీ క్షేత్రంలో పెద్ద ఎత్తున 3 రోజుల పాటు జరిగే ఈ తెలుగు మహాసభలలో పూర్వ ఉప రాష్ట్రపతి వెంకయ్య నాయుడు, సుప్రీంకోర్టు ప్రధాన న్యాయమూర్తి, కేంద్ర మంత్రులు ఆరు రాష్ట్రాల గవర్నర్లు, ముఖ్యమంత్రులు, ఉప ముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్, సభాపతి అయ్యన్న పాత్రుడుతో పాటు తెలుగు ప్రముఖులు, 50 దేశాల సాహిత్య సంఘాల ప్రతినిధులు, ప్రముఖ సినీ నటులతో పాటు సాహితీవేత్తలు, మరెందరో ప్రముఖులు పాల్గొననున్నట్లు తెలిపారు. ఈ సభలో జాషువా, కరుణ శ్రీ కవి సమ్మేళ వేదికలో తనకు పాల్గొనే అవకాశం కల్పించినట్లు తెలియజేశారు.

వైవియు ఎల్ఎల్‌బి సెమిస్టర్ ఫలితాలు విడుదల



విశాలాంధ్ర-కడప వైవీయూ:యోగి వేమన విశ్వవిద్యాలయం పరిధిలోని లా కళాశాలల ఎల్.ఎల్.బి పరీక్ష ఫలితాలను విశ్వవిద్యాలయ ఉపకులపతి ప్రొఫెసర్ బెల్లంకొండ రాజశేఖర్ తన చాంబర్లో గురువారం విడుదల చేశారు. ఎల్.ఎల్.బి మూడేళ్ల కోర్సు సంబంధించి 2,4,6 సెమిస్టర్లు, ఐదేళ్ల కోర్స్ కు సంబంధించి 2,4,6,8 సెమిస్టర్ల ఫలితాలను వెల్లడించారు. విద్యార్థులు ఫలితాల కోసం వైవియు వెబ్సైట్ https://www.yvuexams.in/results.aspxను సంప్రదించా లని సూచించారు. అక్టోబర్ మాసంలో జరిగిన ఈ పరీక్షల మూల్యాంకనం ప్రక్రియలో చురుగ్గా వ్యవహరించిన సీఈ కార్యాలయ పరీక్షల సిబ్బందిని ప్రశంసించారు. ఈ కార్యక్రమంలో రిజిస్ట్రార్ ప్రొఫెసర్ పుత్తా పద్మ, విశ్వవిద్యాలయ కంట్రోలర్ ఆఫ్ ఎగ్జామినేషన్స్ ప్రొఫెసర్ కె.ఎస్.వి. కృష్ణారావు పాల్గొన్నారు.

ప్రభుత్వ పురుషుల కళాశాల నూతన ప్రిన్సిపల్‌గా డా. మల్లెల రవికుమార్

విశాలాంధ్ర-కడప కలెక్టరేట్ : కడప నగరంలోని ప్రభుత్వ ఆర్ట్స్ కళాశాల నూతన ప్రిన్సిపాల్‌గా డాక్టర్ మల్లెల రవి కుమార్ గురువారం పదవి బాధ్యతలు స్వీకరించారు. ఈయన ప్రస్తుతం ఎర్రగుంట్ల ప్రభుత్వ డిగ్రీ కళాశాల ప్రిన్సిపల్‌గా పనిచేస్తున్నారు. ఈ సందర్భంగా ప్రిన్సిపల్ మాట్లాడుతూ ఈ కళాశాలలో విద్యార్థిగా, అధ్యాపకునిగా పనిచేసిన అనుభవంతో, ప్రభుత్వ సహాయ, సహకారాలతో కళాశాల నాక్, ఎన్.ఐ.ఆర్.ఎఫ్ లో మంచి ర్యాంక్ సాధించడానికి దానితో పాటు, కళాశాల, విద్యార్థుల సర్వతోముఖాభివృద్ధికి కృషి చేస్తానన్నారు. ఈ సందర్భంగా అధ్యాపకులు అధ్యాపకేతర సిబ్బంది శుభాకాంక్షలు, అభినందనలు తెలియజేశారు. ఈ కార్యక్ర మంలో కళాశాల ఏఓ రమణ రావు, అకడమిక్ కోఆర్డినేటర్ డా.వెంకటసుబ్బయ్య, వైస్ ప్రిన్సిపల్ డాక్టర్ రమేష్, పరీక్షల నియంత్రణ అధికారి డాక్టర్ రామకృష్ణ, ఎన్.సి.సి అధికారి కెప్టెన్ డా. నీలయ్య, నాక్ కోఆర్డినేటర్ డాక్టర్ ఎంవి సురేష్ బాబు,అధ్యాపకులు సిబ్బంది పాల్గొన్నారు.

విద్యార్థుల సమస్యల పరిష్కారమే ధ్యేయంగా పోరాటాలు

విశాలాంధ్ర-కడప కలెక్టరేట్ : ఆర్ఎస్ఎఫ్ కడప జిల్లా కమిటి ఆధ్వర్యంలో కడప నగరంలోని భగత్ సింగ్ పార్క్ లో ఘనంగా నూతన సంవత్సర వేడుకలు నిర్వహించారు. ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర విద్యారంగ సంక్షోభాన్ని ప్రశ్నిస్తూ, నూతన సంవత్సరంలో ఉద్యమాన్ని ఉధృతం చేయాలని కూటమి సర్కార్ విద్యార్థి వ్యతిరేక విధానాలను నిరసిస్తూ విద్యార్థుల హక్కులు, సమస్యల పరిష్కరమే ధ్యేయంగా పోరాడే కాలం ఇది అని విద్యార్థులకు ఆర్ఎస్ఎఫ్‌రాష్ట్ర అధ్యక్షులు డి. యం. ఓబులేసు యాదవ్ పిలుపునిచ్చారు. ఈ సందర్భంగా రాష్ట్ర అధ్యక్షులు డి. యం. ఓబులేసు యాదవ్ మాట్లా డుతూ రాష్ట్రంలో కూటమి సర్కార్ అధికారంలోకి వచ్చిన 20 మాసాలలోనే విద్యారంగం తీవ్ర సంక్షోభంలో చిక్కుకుని ఉందని మండిపడ్డారు.ఈ కార్యక్రమంలో ఏపీ ఫార్మా జేఏసీ చైర్మన్ డాక్టర్ సుమన్, యువ న్యాయవాదులు సూర్యవంశీ యాదవ్, ఆదిత్య రెడ్డి, ఆర్ఎస్ఎఫ్ కడప జిల్లా అధ్యక్ష కార్యదర్శులు సి.వంశీ వి రెడ్డి సాయి ఉపాధ్యక్షులు టోనీ, క్రాంతి కుమార్, బాల సుందరం జిల్లా నాయకులు సాయి, జగదీష్, కిషోర్,ప్రకాష్ పాల్గొన్నారు.

తొగటవీర క్షత్రియ కళ్యాణ మండపం అధ్యక్షుడిగా బండారు సూర్యనారాయణ ప్రమాణ స్వీకారం

విశాలాంధ్ర-ప్రొద్దుటూరు: తొగటవీర క్షత్రియ కళ్యాణ మండప నూతన అధ్యక్షుడుగా బండారు సూర్య నారాయణ గురువారం ప్రమాణ స్వీకారం చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ అభివ ృద్ధికి క ృషి చేస్తానని, దాతల పేర్లతో శిలాఫలకాలు ఏర్పాటు చేస్తామని పేర్కొన్నారు. అలాగే మినీ కళ్యాణ మండపం ఏర్పాటుతో పాటు, మెడికల్ క్యాంప్, కళ్యాణమండపం తరపున సభ్యులకు జీవితా భీమాను చేస్తామన్నారు. అలాగే సంక్షేమ సంఘం ఆధ్వర్యంలో తొగటవీర క్షత్రియుల సంక్షేమానికి కృషి, పేద ప్రతిభ గల తొగట విద్యార్థులకు ప్రతిభా పురస్కారాలు అందిస్తామని తెలిపారు. కార్తీక వనభోజనాలు తదితర సేవా కార్యక్రమాలు మరిన్ని చేపడుతామన్నారు. తనను అధ్యక్షునిగా ఎన్నుకున్నందుకు అందరికి ధన్యవాదాలు తెలిపారు. కళ్యాణ మండపం అధ్యక్షునితో పాటు వ్యవస్థాపక అధ్యక్షుడు బండారు రఘురామయ్యలతో డాక్టర్ కల్లె పెద్ద వెంకట రంగయ్య, పట్నం గోవిందప్పలు ప్రమాణ స్వీకారం చేయించారు. పాలకవర్గ సభ్యులుగా మోతుకూరి వెంకట రమణ, చిన్నకోట్ల నాగభూషణం, పల్లా వెంకట సుబ్బయ్య, గంజికుట ఆంజనేయులు, ఉమ్మడిశెట్టి చౌడయ్య, చౌడం ప్రసాద్, కుండా నాగరాజుతో పాటు 40 మంది కమిటీ సభ్యులు ప్రమాణ స్వాకారం చేశారు. బండారు సూర్య నారాయణ, రఘురామయ్యలతో నూతన కమిటీని పలువురు తొగటవీర క్షత్రియ ప్రయుఖుల, బీసీ నేతలు, పుర ప్రముఖులు శాలువ కప్పి పూలమాల వేసి అభినందించారు.

వేముల మండలంలో వైసిపి షాక్

విశాలాంధ్ర-పులివెందుల: వేముల మండలంలో వైసిపికి బిగ్ షాక్ తగిలింది. మండలంలోని బెస్తవారిపల్లెకు చెందిన టిడిపి సీనియర్ నాయకుడు రంగారెడ్డి ఆధ్వర్యంలో వల్లెపు శ్రీనివాసులు,వల్లెపు వెంకటరమణ,పందిపోటు వెంకటేష్,గోగుల ప్రసాదు,గోగుల పద్మావతి, రాగిరి గీత, రాగిరి నాగేంద్ర, వల్లూరు వీరాంజి,వల్లూరు మహేశ్వరి లు వైసీపి నుంచి తెలుగుదేశం పార్టీలో చేశారు. స్థానిక టిడిపి కార్యాలయంలో గురువారం పులివెందుల జెడ్పీటీసీ మారెడ్డి లతారెడ్డి, టిడిపి రాష్ట్ర ఉపాధ్యక్షుడు పేర్ల పార్థసారధిరెడ్డి, వేంపల్లి మండల పరిశీలకుడు అజ్జుగుట్టు రఘునాథరెడ్డిలు వారిని పార్టీలోకి సాదరంగా ఆహ్వానించారు. రానున్న రోజుల్లో మరింత మంది వైసిపి నుంచి టిడిపిలోకి చేరేందుకు సిద్దంగా ఉన్నారని వారు తెలిపారు. రానున్న ఎన్నికల్లో గెలుపే లక్ష్యంగా కృషి చేస్తామని వెల్లడించారు.

టిడిపి సీనియర్ నేత వెంకటరామిరెడ్డికి సన్మానం

విశాలాంధ్ర-పులివెందుల: పులివెందుల పట్టణ పరిధిలోని బ్రాహ్మణపల్లి గ్రామంలో గురువారం పట్టణ మాజీ అధ్యక్షులు, సీనియర్ నేత మద్దూరు వెంకటరామిరెడ్డికి ఘన సన్మానం లభించింది. నూతన సంవత్సర వేడుకలను పురస్కరించుకుని ఆ పార్టీ శ్రేణులు సారెడ్డి గంగాధర్‌రెడ్డి, కులశేఖర్‌రెడ్డిలు వెంకటరామిరెడ్డిని శాలువతో సత్కరించారు. సన్మాన గ్రహిత వెంకటరామిరెడ్డి మాట్లాడుతూ పులివెందుల ప్రాంతంలో టిడిపి రోజురోజుకు క్రమక్రమండా బలపడుతోందన్నారు. గడచిన సంవత్సరంలో అనుకోకుండా వచ్చిన వరదల నియంత్రణలో సీఎం చంద్రబాబు సమర్థవంతంగా ఎదుర్కొన్నారన్నారు. గత ఏడాది విజయాలు సాధించినట్లే అదే తరహాలో కూటమి ప్రభుత్వం ఈ ఏడాది కూడా మరెన్నో విజయాలు సాధిస్తామని ఆశాబావం వ్యక్తంచేశారు.

ఎంపీ మిధున్ రెడ్డికి శుభాకాంక్షలు

విశాలాంధ్ర - పెద్దమండెం : మండలంలోని కంచర్లపల్లి సాయి జువెలర్స్ అధినేత మధుకర్ ఆచారి నూతన సంవత్సరం సందర్భంగా రాజంపేట ఎంపీ పెద్దిరెడ్డి మిథున్ రెడ్డికి అతని నివాసంలో నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలిపారు. ఈ కార్యక్రమంలో సాయి జ్యువెలర్స్ అధినేత మధుకురాచారి కంచర్ల ఉపసర్పంచ్ అమీన్ మరియు గ్రామ వైఎస్ఆర్సిపి నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.

ఎమ్మెల్యే పెద్దిరెడ్డి ద్వారనాథరెడ్డికి శుభాకాంక్షలు



విశాలాంధ్ర- పెద్దమండెం : మండలంలో అన్నమయ్య జిల్లా వైసీపి ఆక్టివిటీ సెక్రెటరీ బైన మధుకర్ రెడ్డి నూతన సంవత్సరం సందర్భంగా తంబాలపల్లి ఎమ్మెల్యే పెద్దిరెడ్డి ద్వారకనాథరెడ్డికి నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలిపారు. ఈ కార్యక్రమంలో మండలంలోని ఎంపీటీసీలు సర్పంచులు మండల అధ్యక్షులు వైయస్సార్ సభ్యులు కార్యకర్తలు ప్రజలు పాల్గొన్నారు.

కలిచర్ల సుధాకర్ రెడ్డికి శుభాకాంక్షలు



విశాలాంధ్ర - పెద్దమండెం : మండలంలో వైయస్సార్ సిపి నాయకులు కల్చర్ల సొసైటీ బ్యాంక్ చైర్మన్ కంచల సుధాకర్ రెడ్డికి నూతన సంవత్సర శుభాకాంక్షలు అన్నమయ్య జిల్లా వైఎస్ఆర్సిపి జిల్లా ఆక్టివిటీ సెక్రెటరీ బైన మధుకర్ రెడ్డి మరియు సర్పంచులు ఎంపీటీసీలు ఎంపీపీ పూర్ణచంద్రిక రమేష్ మాజీ ఎంపీపీ రమేష్ మరియు గ్రామ ప్రజలు నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలిపారు.

వికలాంగులకు దుప్పట్లు పంపిణీ

విశాలాంధ్ర-పొద్దుటూరు: కమళాపురం షేక్ దస్తు అండ్ సన్స్ 25వ వార్డు టిడిపి ఇన్ చార్జ్ ఖాదర్ వల్లి వికలాంగులకు దుప్పట్లు పంపిణీ చేశారు. సోమవారం నూతన సంవత్సరాన్ని పురస్కరించుకొని స్థానిక మార్కెట్ లో ప్రముఖ పండ్ల వ్యాపారి దస్తు అండ్ సన్స్ ఖాదర్ వల్లి ఆధ్వర్యంలో వికలాంగుల సమక్షంలో కేక్ కటింగ్ చేసి నూతన సంవత్సర వేడుకలను ఘనంగా జరిపారు. అనంతరం తెదేపా పట్టణ ఉపాధ్యక్షులు ఖలీల్ చేతుల మీదుగా వికలాంగులకు దుప్పట్లు పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో చలపతి, అఫ్జల్ తదితరులు పాల్గొన్నారు.

ఎమ్మెల్యే షాజహాన్ భాషను కలిసిన టిడిపి నాయకులు



విశాలాంధ్ర-పెద్దతిప్పసముద్రం: మదనపల్లి ఎమ్మెల్యే షాజహాన్ భాషలో మండల టిడిపి నాయ కులు కలిసి పుష్పగుచ్చం అంద జేశారు. శాసనసభలో మదన పల్లి జిల్లా ఏర్పాటు అవసరం పై ఇక్కడి ప్రజల మనోభావాలను అసెంబ్లీలో మాట్లాడటం. జిల్లా కేంద్రం ఏర్పాటులో ఆయన క ృషి మరువరానిదని కొనియాడారు. మదనపల్లి జిల్లా కేంద్రంగా అన్నమయ్య జిల్లా ఏర్పడడంపై మండల టిడిపి నాయకులు మాజీ మార్కెట్ కమిటీ చైర్మన్ శ్రీనాథ్ రెడ్డి, మాజీ జెడ్పిటిసి సభ్యుడు గూటం ఈశ్వరప్ప, టిడిపి సీనియర్ నాయకుడు సుధాకర్ రెడ్డి మండల టిడిపి అధ్యక్షు లు ఆనంద రెడ్డి, మెకానిక్ చంద్ర ఎమ్మెల్యేను కలిసిన వారిలో ఉన్నారు.

వెల్లు వెత్తిన నూతన సంవత్సర వేడుకలు

విశాలాంధ్ర- పులివెందుల: పులివెందుల పట్టణంలో గురువారం కౌన్సిలర్ కోడి రమణ ఆధ్వర్యంలో మున్సిపల్ వైస్ చైర్మన్ వైఎస్ మనోహర్ రెడ్డి నివాసానికి వెళ్లి నూతన సంవత్సరం వేడుకలు జరిపి శుభాకాంక్షలు తెలిపారు.శాలువాల తో సత్కరించి వైయస్ మనో రెడ్డికి నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలిపారు. ఈ నూతన సంవత్సరం అందరికీ కొత్త వెలుగులు కలగాలని అందరూ బాగుండాలని వైఎస్ మనో రెడ్డి పేర్కొన్నారు. కార్యక్రమంలో కౌన్సిలర్ కిషోర్, మాజీ సివిల్ సప్లైస్ డైరెక్టర్ హాలు గంగాధర్ రెడ్డి, వైఎస్ఆర్సిపి నాయకులు కనకం, చంద్రమౌళి తదితరులు పాల్గొన్నారు.

అభిమానాన్ని గుండెల్లో దాచుకుంటాం- ఎమ్మెల్యే, చైర్మెన్

విశాలాంధ్ర - రైల్వేకోడూరు : ప్రజాప్రతినిధుల, పార్టీ నాయకుల కార్యకర్తల అధికారుల అనధికారుల అభిమానాన్ని గుండెల్లో దాచుకుంటామని ఎమ్మెల్యే ప్రభుత్వ విప్ అరవ శ్రీధర్, కడప కుడ అర్బన్ డెవలప్మెంట్ అథారిటీ చైర్మెన్ టీడీపీ నియోజకవర్గ ఇన్చార్జి ముక్కా రూపానందరెడ్డి, సతీమణి తెలుగు మహిళా నాయకురాలు ముక్కా వరలక్ష్మి కొనియాడారు. తెలుగుదేశం పార్టీ నాయకులు, జనసేనపార్టీ నాయకులు తదితరులు ముక్కా వారిపల్లిలోని కార్యాలయానికి వెళ్లి ఎమ్మెల్యే కి, చైర్మెన్ కు, వరలక్ష్మి కి గజమాల వేసి 2026 కొత్త సంవత్సర శుభాకాంక్షలు తెలిపి అభిమానాన్ని చాటుకున్నారు. వెల్లువెత్తిన అభిమానంతో ఎమ్మెల్యే, ఛైర్మెన్ తడిసి ముద్దయ్యారు. నూతన సంవత్సరం సందర్భంగా వ్యయ ప్రయాసల కోర్చి సుదూర ప్రాంతాల నుంచి టిడిపి, జనసేనపార్టీ కార్యకర్తలు, అభిమానులు, శ్రేయోభిలాషులు తదితరులు పెద్ద ఎత్తున విచ్చేసి కొత్త సంవత్సరం శుభాకాంక్షలు తెలిపి అభిమానాన్ని చాటుకున్నారు. వచ్చిన కార్యకర్తలను, నాయకులను, అభిమానులను అదుపు చేయడం సాధ్యం కాలేదు.పేదల పక్షపాతిగా ముద్రపడ్డ ఎమ్మెల్యేకు, ఛైర్మెన్‌కు ఆ కలియుగ దైవం శ్రీ వేంకటేశ్వర స్వామి ఆశీస్సులు ఉండాలని ఆకాంక్షించారు.ఈ సం దర్భంగా వారు మాట్లాడుతూ ప్రతి కార్యకర్తకు, అభిమానులకు అండగా ఉంటాం అధైర్యపడవద్దు అని భరోసా ఇచ్చారు.నూతన సంవత్సరంలో కలిసికట్టుగా ముందుకు పోదామని పిలుపునిచ్చారు.కేక్ లను కట్ చేసి అందరికీ పంచి పెట్టారు. రాజకీయనాయకుల, అధికారుల నివాసాల వద్ద సందడి వాతావరణం నెలకొంది.

సమిష్టి కృషితో అభివృద్ధికి పాటుపడదాం..

సన్మానాలు.....శుభాకాంక్షలతో నేతలకు అభినందనల వెల్లువ..

టిడిపి, జనసేన, బిజెపి కార్యాలయాల్లో అట్టహాసంగా నూతన సంవత్సర వేడుకలు...

విశాలాంధ్ర -రాజంపేట : నూతన సంవత్సరం అందరి జీవితాలలో వెలుగులు నిండాలని తెదేపా నియోజకవర్గ ఇన్చార్జ్ చమర్తి జగన్ మోహన్ రాజు, జనసేన పార్లమెంట్ సమన్వయకర్త ఎల్లటూరి శ్రీనివాసరాజు, బిజెపి అన్నమయ్య జిల్లా అధ్యక్షులు సాయి లోకేష్ ఆకాంక్షించారు.నూతన సంవత్సరాన్ని పురస్కరించుకుని నియోజకవర్గ వ్యాప్తంగా వివిధ శాఖల ప్రభుత్వ అధికారులు, తెలుగుదేశం, జనసేన, బిజెపి పార్టీ ముఖ్య నాయకులు,కార్యకర్తలు అభిమానులు పెద్ద ఎత్తున తమ నాయకులను మర్యాదపూర్వకంగా కలిసి గజ మాలలు,శాలవాలు పూల బొకేలతో ఘనంగా సన్మానం చేసి నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలియజేశారు.ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ సంవత్సరం ఆనందంగా, ఆరోగ్యంగా గడవాలని అభివ ృద్ధికి తన వంతు క ృషి చేస్తానని,సహకారం అవసరమని తెలియజేశారు.ఈ ఏడాది విజయాలతో ప్రతి ఒక్కరి జీవితం గడవాలని అయన ఆకాంక్షించారు. అనంతరం వివిధ మండలాల నుండి వచ్చిన పార్టీ కార్యకర్తలకు, అభిమానులకు భోజనాలను అందించారు.ఈ కార్యక్రమంలో ప్రభుత్వ ఏరియా ఆసుపత్రి సూపరిడెంట్ నాగేశ్వర్ రాజు, ఉపాధ్యాయులు హరినాథ్, దొరబాబు, వివిధ శాఖల ప్రభుత్వ అధికారులు, తెలుగుదేశం పార్టీ